మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించండి. సబ్‌స్క్రైబ్, షేర్, లైక్

https://www.sreechakranews.com

శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను
శ్రీచక్ర
9848334101
8333000509
డాక్టర్ పాలినాథరెడ్డి, మేనేజింగ్ డైరక్టర్

సంపుటి 10 | సంచిక : 189 | కర్నూలు | ఆదివారం 16- 11 - 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై రష్యా క్షిపణుల వర్షం

కీవ్‌లోని దాదాపు అన్ని జిల్లాలపై క్షిపణుల వర్షం

విద్యుత్, నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం

ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై రష్యా మరోసారి విరుచుకుపడింది. ఉదయం నగరంపై క్షిపణులు, డ్రోన్లతో భీకర దాడికి పాల్పడింది. ఈ 'భారీ దాడి'లో కీవ్‌లోని దాదాపు మిగతా 2లో

భారత్‌కు అమెరికా అవసరం లేదు: మార్కో రూబియో

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట బాంబు సంచలనంగా మారింది

తాజాగా ఢిల్లీ పేలుళ్ల ఘటనపై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సంచలన వ్యాఖ్యలు చేశారు.

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట బాంబు సంచలనంగా మారింది. తాజాగా ఢిల్లీ పేలుళ్ల ఘటనపై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సంచలన వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

'బంగ్లా'లో మళ్లీ హింస.. భయం గుప్పిట్లో ఢాకా

పొరుగుదేశం బంగ్లాదేశ్ బాంబులతో దద్దరిల్లుతోంది.

ఇది 2024లో చోటుచేసుకున్న విద్యార్థి నిరసనలను తలపించింది.

ఢాకా: పొరుగుదేశం బంగ్లాదేశ్ బాంబులతో దద్దరిల్లుతోంది. పదవీచ్యుతురాలైన ప్రధాని షేక్ హసీనాపై కోర్టు నుంచి కీలక తీర్పు వెలువడనున్న నేపథ్యంలో గత రెండు రోజులుగా బంగ్లాదేశ్.. కాల్పులు, దేశీయ బాంబు దాడులు చోటుచేసుకుంటున్నాయి. మిగతా 2లో

పేద విద్యార్థులు డాక్టర్లు అవ్వడానికి అవకాశం ఉంటుంది

- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిపై మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సంచలన ఆరోపణలు చేశారు.
- చంద్రబాబు కుట్రలు పన్ని లక్షల, కోట్ల విలువ చేసే మెడికల్ కాలేజీ భూముల్ని వంద రూపాయలకే విక్రయిస్తున్నాడని ఆరోపించారు.
- చిత్తూరు జిల్లా పుంగనూరులో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ర్యాలీ నిర్వహించారు.

కేవలం ఆ నమ్మకంతోనే ప్రపంచ సంస్థలు ఏపీ వైపు చూస్తున్నాయి: మంత్రి నారా లోకేశ్

విశాఖలో 5 ప్రతిష్టాత్మక సంస్థలకు మంత్రి లోకేశ్ భూమిపూజ

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానం కంపెనీలను ఆకర్షిస్తోందన్న లోకేశ్

అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి ఉన్నామని ఉద్ఘాటన

విశాఖ... తమ మనసుకు దగ్గరైన నగరం అని వ్యాఖ్యలు

బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ విజయంపై నారా లోకేశ్ స్పందిస్తూ, "బిహార్‌లో ఎన్డీయే కూటమి సాధించిన ఘన విజయానికి ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ జీకి అభినందనలు.

ఈ ఘన విజయాన్ని అందుకున్నందుకు బిజేపీ, జేడీయూ, లోక్ జనశక్తి పార్టీల నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

ప్రజల నమ్మకానికి, ప్రగతి పట్ల వారి ఆకాంక్షలకు ఈ తీర్పు అద్దం పడుతుందని అభిప్రాయపడ్డారు.

.కేవలం 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మాత్రమే కాకుండా, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో పారదర్శక పాలన అందిస్తుండటంతోనే ప్రపంచ దిగ్గజ సంస్థలు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నాయని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

బీహార్ లో మళ్లీ ఎన్డీయే... ఇది 'న-ని'

పనితీరుకు నిదర్శనం

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం

ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్

ఇది 'నరేంద్ర మోదీ-నితీశ్ కుమార్ర్' మ్యాజిక్

పారదర్శక పాలనే మా బలం

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం దిశగా దూసుకుపోతుండడం పట్ల ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయంపై నారా లోకేశ్ స్పందిస్తూ, "బీహార్‌లో ఎన్డీయే కూటమి సాధించిన ఘన విజయానికి ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ జీకి అభినందనలు. ఇది 'న- ని' మిగతా 2లో

ఈ విజయంపై నారా లోకేశ్ స్పందిస్తూ, "బీహార్‌లో ఎన్డీయే కూటమి సాధించిన ఘన విజయానికి ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ జీకి అభినందనలు. ఇది 'న- ని' (నరేంద్ర మోదీ- నితీశ్ కుమార్) మ్యాజిక్ పనితీరు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వం, నితీశ్ కుమార్ విశ్వసనీయ పాలనపై ప్రజలు ఉంచిన బలమైన నమ్మకానికి ఈ తీర్పు నిదర్శనం" అని పేర్కొన్నారు.

ఇదే సరైన సమయం.. రండి పెట్టుబడులు పెట్టండి

- 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు.
- ప్రధాని మోడీ నేతృత్వంలో ఆర్థికంగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోందన్నారు.
- సంపద సృష్టిస్తేనే ప్రపంచంలో పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందన్నారు.

30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. ప్రధాని మోడీ నేతృత్వంలో మిగతా 2లో

నరేంద్ర మోడీ నాయకత్వంపై

ప్రజలకు ఉన్న విశ్వాసమే ఈ ఫలితాలు

రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ

ప్రజలు స్పష్టమైన, దృఢమైన తీర్పు ఇచ్చారు

'ఆపరేషన్ అరణ్య' హ్యాష్ ట్యాగ్ తో పవన్ కల్యాణ్ ఆసక్తికర ట్వీట్

'ది వైల్డ్ ఈస్ట్' పుస్తకంద ప్రస్తావన తెచ్చిన పవన్ కల్యాణ్

శేషాచలం అడవుల్లో జరిగిన దోపిడీ వివరాలు నన్ను నివ్వెరపరిచాయని వెల్లడి

అడవికి, ప్రకృతికి జరిగిన ద్రోహం తన మనసును కలిచివేసిందంటూ ట్వీట్

బిహార్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపులో సంచలన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అధికార ఎన్డీయే కూటమి ప్రతిపక్షానికి షాక్ ఇచ్చి ఏకంగా 200కు పైగా స్థానాల్లో మెజార్టీ లో దూసుకుపోతుంది. మిగతా 2లో

లులు మాల్తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం

విశాఖపట్టణం, నవంబర్ 15 (శ్రీచక్ర): రాష్ట్రంలో లులు ఎంట్రీ ఖాయమైంది. రాష్ట్రంలో పలు ప్రాజెక్టుల కోసం లులు ఇంటర్నేషనల్ గ్రూప్ సంస్థ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. విశాఖ వేదికగా మల్లవెల్లి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్పై ఎంవోయూ కురుద్చుకుంది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, లులు సంస్థ ప్రతినిధులు అంగీకార పత్రాలు మార్చుకున్నారు. అయితే, ఇటీవల జరిగిన కేబినెట్లో లులు పెడుతున్న షరతులపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభ్యంతరం తెలిపడం గమనార్హం.

ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ డ్రైవర్లతోనే నడిపించండి

- ఆర్టీసీ కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.
- హైదరాబాద్‌లోని ఆర్టీసీ బస్ భవన్‌లో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కవిత సమావేశం అయ్యారు.

ఆర్టీసీ కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ఆర్టీసీ బస్ భవన్‌లో మిగతా 2లో

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీకి ఓటేసిన ప్రతి ఓటరుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు.

మాగంటి సునీత చివరి వరకు పోరాటం చేశారని కొనియాడారు.

పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి స్పెషల్ థాంక్స్ చెప్పారు.

ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీనే గెలుస్తుందని అన్ని సర్వేలు చెప్పాయని.. చివరి మూడు రోజుల్లో ఏం జరిగిందో ప్రజలకు తెలుసని అన్నారు.

ఈ ఎన్నికతో రాష్ట్రంలో ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ పార్టీనే అనే విషయం స్పష్టమైందన్నారు.

రాజకీయాలకు మాగంటి సునీత కొత్త అయినప్పటికీ అధికార పార్టీకి గట్టి పోటీ ఇచ్చారని కామెంట్ చేశారు.

ఆరు గ్యారంటీల అమలు విషయంలో రేవంత్ సర్కార్ చేసిన మోసాన్ని సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లామని అన్నారు.

ఈ ఎన్నిక ఎలా జరిగిందో అందరికీ తెలిసిందేనని..అభ్యర్థి తమ్ముడికే మూడు ఓట్లు ఉన్నాయని అన్నారు.

ఉప ఎన్నిక ఎలా జరిగిందో

అందరికీ తెలుసు

కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీఆర్ఎస్సే..

ప్రతిపక్ష పాత్ర పోషిస్తూనే ఉంటాం

కార్యకర్తలు, మాగంటి సునీత ఎంతో కష్టపడ్డారు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీకి ఓటేసిన ప్రతి ఓటరుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. నందినగర్‌లోని మిగతా 2లో

ఆరు గ్యారంటీల అమలు విషయంలో రేవంత్ సర్కార్ చేసిన మోసాన్ని సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లామని అన్నారు. ఈ ఎన్నిక ఎలా జరిగిందో అందరికీ తెలిసిందేనని..అభ్యర్థి తమ్ముడికే మూడు ఓట్లు ఉన్నాయని అన్నారు. ఏదే ఏమైనా ప్రజా తీర్పును శిరసా వహించాలని.. ఈ ఫలితంతో నిరాశ చెందాల్సిన అవసరం లేదన్నారు.

ఎంఐఎం మద్దతు, డబ్బులతోనే కాంగ్రెస్ గెలిచింది

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ గల్లంతైంది.
- దీనిపై కేంద్రమంత్రి, బీజేపీ నేత కిషన్ రెడ్డి స్పందించారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ గల్లంతైంది. దీనిపై కేంద్రమంత్రి, బీజేపీ నేత కిషన్ రెడ్డి స్పందించారు. జూబ్లీహిల్స్‌లో మా ప్రయత్నం మేం చేశామని తెలిపారు. ఎంఐఎం మద్దతు, డబ్బుతోనే కాంగ్రెస్ గెలిచిందని స్పష్టం చేశారు. పేర్కొన్నారు. మిగతా 2లో

ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై రష్యా క్షిపణుల వర్షం

అన్ని జిల్లాలు లక్ష్యంగా మారాయని, కీలక మౌలిక వసతులు, నివాస భవనాలు ధ్వంసమయ్యాయని నగర మేయర్ విటాలీ క్లిట్స్కో తెలిపారు. ఈ ఘటనలో కనీసం 11 మంది గాయపడ్డారు.గాయపడిన వారిలో ఐదుగురిని ఆసుపత్రికి తరలించామని, వీరిలో ఒక గర్భిణి కూడా ఉన్నారని అధికారులు వెల్లడించారు. ఒకరి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని తెలిపారు. రష్యా దాడుల్లో నగరంలోని తాపన వ్యవస్థలకు (హీటింగ్ నెట్‌వర్క్‌లు) తీవ్ర నష్టం వాటిల్లిందని, దీంతో ఈశాన్యంలోని డెస్నాన్‌స్కీ జిల్లాలోని కొన్ని భవనాలకు తాత్కాలికంగా హీటింగ్ సరఫరా నిలిచిపోయిందని మేయర్ క్లిట్స్కో వివరించారు. విద్యుత్, నీటి సరఫరాకు కూడా అంతరాయం కలగవచ్చని ఆయన హెచ్చరించారు. కీవ్‌లోని దాదాపు ప్రతి జిల్లాలోనూ ఎత్తైన భవనాలు దెబ్బతిన్నాయని నగర సైనిక పరిపాలన అధిపతి తైమూర్ తకచెంకో సోషల్ మీడియాలో పేర్కొన్నారు.2022లో పూర్తిస్థాయి యుద్ధం ప్రారంభించిన రష్యా, ఇటీవలి నెలల్లో ఉక్రెయిన్‌లోని ఇంధన సౌకర్యాలు, రైల్వే వ్యవస్థలతో పాటు నివాస ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని దాడులను తీవ్రతరం చేసింది. శీతాకాలం సమీపిస్తున్న తరుణంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వ్యూహంలో భాగంగానే ఈ దాడులు జరుగుతున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. నగరంలోని 10 జిల్లాల్లో 8 చోట్ల భవనాలు దెబ్బతినడమో లేదా మంటలు చెలరేగడమో జరిగిందని, అన్ని చోట్లకు అత్యవసర వైద్య బృందాలను పంపామని అధికారులు తెలిపారు.ఈ దాడి జరగడానికి కొద్ది రోజుల ముందే రష్యాపై పాశ్చాత్య దేశాలు ఒత్తిడి పెంచాయి. రష్యా డ్రోన్, ఇంధన ఉత్పత్తిపై కెనడా కొత్త ఆంక్షలు విధించింది. జీ7 దేశాల విదేశాంగ మంత్రులు ఉక్రెయిన్‌లో తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా, స్తంభింపజేసిన రష్యా ఆస్తుల నుంచి వచ్చే ఆదాయాన్ని ఉక్రెయిన్‌కు రుణం రూపంలో అందించే ప్రతిపాదనను యూరోపియన్ కమిషన్ పరిశీలిస్తోంది.దాదాపు నాలుగేళ్లుగా సాగుతున్న ఈ యుద్ధంలో ఇరుపక్షాలు వెనక్కి తగ్గడం లేదు. కాల్పుల విరమణ ప్రతిపాదనలను మాస్కో తిరస్కరిస్తూ వస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శాంతి ఒప్పందం కోసం చేసిన ప్రయత్నాలు కూడా ఫలించలేదు. తూర్పు ఉక్రెయిన్‌లోని డొనెట్స్క్, లుగాన్స్క్ ప్రాంతాలపై పట్టు సాధించేందుకు రష్యా సేనలు నెమ్మదిగా ముందుకు సాగుతున్నాయి.

భారత్‌కు అమెరికా అవసరం లేదు: మార్కో రూబియో

ఇది ముమ్మాటికి ఉగ్రదాడే అని తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు నిర్వహించడంలో భారత్‌కు ఎవరి సాయం అవసరం లేదు.. అధికారుల పనితీరు ప్రశంసనీయం అని కొనియాడారు.అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో బుధవారం కెనడాలో జరిగిన జీ-7 విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మార్కో రుబియో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన.. పేలుడుకు సంబంధించి దర్యాప్తునకు సాయం చేసేందుకు తాము ముందుకొచ్చామని, కానీ ఆ అవసరం భారత్‌కు లేదని వ్యాఖ్యానించారు. భారత అధికారులు అసాధారణమైన వృత్తి నైపుణ్యంతో దర్యాప్తు చేస్తున్నట్లు కనిపిస్తోంది అంటూ వ్యాఖ్యలు చేశారు.ఇక, కెనడాలో జరగుతున్న జీ-7 సమావేశాల సందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, మార్కో రూబియోతో భేటీ అయ్యారు. ఇరువురి మంత్రులు అనేక ద్వైపాక్షిక, ప్రపంచ సమస్యలపై చర్చించారు. ఢిల్లీ పేలుడు విషయం కూడా వారు చర్చించినట్లు.. రూబియోతో భేటీ గురించి జైశంకర్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.ఇదిలా ఉండగా.. ఢిల్లీలోని ఎర్రకోట పేలుడు ఘటనలో 12 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో గాయపడిన మరో 17 మందికి లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఆస్పత్రి (%బాచీఫ్రీ% హాస్పిటల్) ఆస్పత్రిలో చికిత్స అందుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించిన విషయం తెలిసిందే.

'బంగ్లా'లో మళ్లీ హింస.. భయం గుప్పిట్లో ఢాకా

ఇది 2024లో చోటుచేసుకున్న విద్యార్థి నిరసనలను తలపించింది. నాడు జరిగిన హింసాకాండలో 500 మందికి పైగా విద్యార్థులు, ప్రజలు మృతిచెందారు.రాజధాని ఢాకా గురువారం పటిష్టమైన కోటగా మారిగా మారింది. హసీనాకు చెందిన 'అవామీ లీగ్ ' ఢాకా లాక్‌డౌన్‌కు పిలుపునివ్వడంతో అటు పోలీసులు, ఇటు బోర్డర్ గార్డ్ బంగ్లాదేశ్ (బీజీబీ) సభ్యులు పెద్ద సంఖ్యలో మోహరించారు. ఢాకా ఎంట్రీ పాయింట్ల వద్ద బహుళ చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. పోలీసులు ప్రజా రవాణాను అణువణువునా తనిఖీ చేస్తున్నారు. స్థానిక మీడియా నివేదికల ప్రకారం ఢాకాలోని రద్దీగా ఉండే రోడ్లలో నిశ్శబ్దం నెలకొంది.బంగ్లాదేశ్ మాజీ ప్రధాని హసీనా, ఆమె సహాయకులపై మానవత్వానికి వ్యతిరేకంగా జరిగిన నేరాల కేసులో నేడు (నవంబర్ 13)న అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (ఐసీటీ) తీర్పు వెలువరించనుంది. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో భద్రతను కట్టుదిట్టం చేశారు. గత ఏడాది ఆగస్టులో భారతదేశానికి చేరుకున్న హసీనా పలు అభియోగాలను ఎదుర్కొంటున్నారు. వాటిలో హత్య, కుట్రతో పాటు పలు ఆరోపణలున్నాయి.కాగా తాజాగా జరిగిన అల్లర్లలో నిరసనకారులు బ్రహ్మన్‌బారియాలోని ఒక గ్రామీణ బ్యాంకు శాఖకు నిప్పంటించి, అక్కడి ఫర్నిచర్ ధ్వంసం చేశారు. పేదలకు మైక్రో క్రెడిట్ అందించడానికి 1983లో ముహమ్మద్ యూనస్ ఈ గ్రామీణ బ్యాంకును స్థాపించారు. నిరసనకారులు రాజధానితోపాటు చుట్టుపక్కల ప్రాంతాలలో పలు బస్సులను తగులబెట్టారు. ఢాకా పరిధిలో 17 చోట్ల బాంబు పేలుళ్లు సంభవించాయని, ముగ్గురు గాయపడ్డారని పలు నివేదికలు చెబుతున్నాయి.రాజకీయ కార్యకలాపాల నుంచి నిషేధించిన హసీనా 'అవామీ లీగ్'కు చెందిన 44 మంది సభ్యులను అరెస్టు చేసినట్లు ఢాకా పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే నారాయణగంజ్‌లో, పార్టీకి చెందిన మరో 29 మంది నేతలను, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఢాకాలోని ఒక ఇంటి నుండి పెద్ద మొత్తంలో ముడి బాంబులు, పెట్రోల్ బాంబులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

పేద విద్యార్థులు డాక్టర్లు అవ్వడానికి అవకాశం ఉంటుంది

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిపై మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. చంద్రబాబు కుట్రలు పన్ని లక్షల, కోట్ల విలువ చేసే మెడికల్ కాలేజీ భూముల్ని వంద రూపాయలకే విక్రయిస్తున్నాడని ఆరోపించారు. చిత్తూరు జిల్లా పుంగనూరులో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.అనంతరం పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. 50 ఎకరాల మెడికల్ కాలేజీ భూముల వల్ల రాష్ట్రానికి లక్షల కోట్ల ఆదాయం వస్తుందని తెలిపారు. పేద విద్యార్థులు డాక్టర్లు అవ్వడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కానీ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల దాదాపు రూ.2150 మెడికల్ సీట్లు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పులివెందులలో 50 సీట్ల మెడికల్ కాలేజీ పూర్తయినా చంద్రబాబు నాయుడు అడ్డుకుని నేషనల్ కౌన్సిల్‌కు లేఖ రాశారని మండిపడ్డారు.నాడు - నేడు కింద హాస్పిటల్స్, స్కూళ్లకు వైఎస్ జగన్ వేల కోట్లు ఖర్చు చేశారని.. కానీ అవన్నీ ఇప్పుడు మూలన పడ్డాయని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు.

ఇదే సరైన సమయం.. రండి పెట్టుబడులు పెట్టండి

ఆర్థికంగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోందన్నారు. సంపద సృష్టిస్తేనే ప్రపంచంలో పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందన్నారు. ఏపీలో సుపరిపాలన, అత్యుత్తమ విధానాలనే సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరిస్తోందని తెలిపారు. అభివృద్ధికి - సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు రోల్ మోడల్ అని చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారన్నారు.రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏపీని అభివృద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు.. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను ఒప్పిస్తున్నారన్నారు. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. దేశం, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి దేశాభివృద్ధి దోహదం చేస్తున్నాయని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకనామి ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏపీలో ఉన్నాయని ఉపరాష్ట్రపతి వెల్లడించారు.ఇ-గవర్నెన్సు, డిజిటల్ ఇన్ ఫ్రా ద్వారా వేగంగా సేవలు అందుతున్నాయన్నారు. టెక్నాలజీ నాలెడ్జి డ్రివెన్ ఎకానమీ సాధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని తెలిపారు. దేశంలోనూ, ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయం అంటూ ఉపరాష్ట్రపతి అందరికీ పిలుపునిచ్చారు.

ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ డ్రైవర్లతోనే నడిపించండి

ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కవిత సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందించారు. అనంతరం మాట్లాడుతూ.. 2021 నుంచి ఇప్పటివరకు చిన్నచిన్న కారణాలతో డిస్మిస్ చేసిన డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర కార్మికులు 1,300 మంది వరకు ఉన్నారని..వారందరికీ తిరిగి ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. వారిలో 491 మందిని తిరిగి విధుల్లోకి తీసుకుంటామని గతంలోనే ఉత్తర్వులు ఇచ్చారని.. కానీ, వారిని ఉద్యోగాల్లోకి తీసుకునే ఆలోచనలో సంస్థ లేనట్టుగా ఎండీని కలిసిన తర్వాత తెలిసిందని ఆరోపించారు. వెంటనే వారందరినీ విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.మిగతా కార్మికుల విషయంలోనూ ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలన్నారు.

ఎంఐఎం మద్దతు, డబ్బులతోనే కాంగ్రెస్ గెలిచింది

ఓటమిపై విశ్లేషించుకుంటున్నామని తెలిపారు.జూబ్లీహిల్స్‌లో బీజేపీకి బలం లేదని కిషన్ రెడ్డి తెలిపారు. మాకు అక్కడ కార్పొరేటర్లు కూడా లేరని అన్నారు. అయినప్పటికీ తమ శక్తినంతా కూడగట్టుకుని ప్రచారం చేశామని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ బైపోల్‌లో ఎంఐఎం మద్దతు, డబ్బుల పంపిణీతోనే కాంగ్రెస్ గెలిచిందని అన్నారు. జూబ్లీహిల్స్ ఫలితాలపై సమీక్షించుకుంటున్నామని తెలిపారు. ప్రజల తీర్పును శిరసావహిస్తామని చెప్పారు. జీహెచ్ఎంసీ ఎన్నికలపై దృష్టి పెట్టామని అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమిని విశ్లేషించుకుంటామన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. ప్రజా తీర్పును గౌరవిస్తామని చెప్పుకొచ్చారు. ఎంఐఎం సహకరించడం వల్లే కాంగ్రెస్ పార్టీ గెలిచింది అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఏం చేశాడని అనుకూలంగా ఆయనకు ఓటేయాలి అని ఆయన ప్రశ్నించారు.కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'జూబ్లీహిల్స్‌లో మేము ఎప్పుడూ ఒక కార్పొరేటర్ కూడా గెలవలేదు. స్వాతంత్రం వచ్చినప్పుడు నుంచి ఎప్పుడు గెలవలేదు. మేము ఉన్నంతలో ప్రయత్నం చేశాం. ఎంఐఎం మద్దతు, డబ్బుతోనే జూబ్లీహిల్స్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలిచింది. ప్రత్యేక పరిస్థితులలో జూబ్లీహిల్స్ ఎన్నికలు జరిగాయి. మా పార్టీ అక్కడ బలహీనంగా ఉంది. ఓటమిని విశ్లేషించుకుంటాము. ఓల్డ్ సిటీలో కూడా ఏ పార్టీ గెలవదు.

బీహార్ లో మళ్లీ ఎన్డీయే... ఇది 'న-ని' పనితీరుకు నిదర్శనం

(నరేంద్ర మోదీ-నితీశ్ కుమార్) మ్యాజిక్ పనితీరు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వం, నితీశ్ కుమార్ విశ్వసనీయ పాలనపై ప్రజలు ఉంచిన బలమైన నమ్మకానికి ఈ తీర్పు నిదర్శనం" అని పేర్కొన్నారు.ఈ ఘన విజయాన్ని అందుకున్నందుకు బీజేపీ, జేడీయూ, లోక్ జనశక్తి పార్టీల నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రజల నమ్మకానికి, ప్రగతి పట్ల వారి ఆకాంక్షలకు ఈ తీర్పు అద్దం పడుతుందని అభిప్రాయపడ్డారు.కేవలం 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మాత్రమే కాకుండా, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో పారదర్శక పాలన అందిస్తుండటంతోనే ప్రపంచ దిగ్గజ సంస్థలు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నాయని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఈ నమ్మకంతోనే గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ వంటి సంస్థలు రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయని ఆయన తెలిపారు. విశాఖపట్నంలో సుమారు 30,000 ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించే 5 ప్రతిష్ఠాత్మక సంస్థలకు మంత్రి లోకేశ్ గురువారం భూమిపూజ చేశారు. యండాడలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అన్ని రంగాల్లో ఏపీని ప్రథమ స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు.ప్రభుత్వంపై ఉన్న విశ్వసనీయత, పాలనలో వేగం కారణంగానే ప్రపంచ ప్రఖ్యాత సంస్థలను రాష్ట్రానికి తీసుకురాగలుగుతున్నామని లోకేశ్ అన్నారు. "గూగుల్ సంస్థ తమ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడిని ఏపీలో ప్రకటించడం, ఆర్సెలర్ మిట్టల్ రూ.1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడికి ముందుకు రావడం మా పాలన పారదర్శకతకు నిదర్శనం. గూగుల్ ప్రతినిధులతో 13 నెలల పాటు నిరంతర చర్చలు జరిపి ఒప్పించాం. ఈ నెలాఖరులోనే విశాఖలో గూగుల్ ఏఐ హబ్‌కు శంకుస్థాపన చేస్తాం. ఇక ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌ను కేవలం ఒకే ఒక్క జూమ్ కాల్ ద్వారా రాష్ట్రానికి రప్పించగలిగాం. వారు చెప్పిన మూడు సమస్యల్లో ఒకటైన ఎన్ఎండీసీ స్లరీ పైప్‌లైన్ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు నేరుగా ప్రధానితో మాట్లాడి వెంటనే పరిష్కరించారు," అని లోకేశ్ వివరించారు.

అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి ఉన్నాం

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగా క్లస్టరైజేషన్ విధానాన్ని అనుసరిస్తున్నామని లోకేశ్ తెలిపారు. "త్వరలోనే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి మరిన్ని ఐటీ దిగ్గజాలు విశాఖకు రాబోతున్నాయి. అభివృద్ధిని ఒకేచోట కేంద్రీకరించకుండా, రాష్ట్రవ్యాప్తంగా 20 క్లస్టర్ల ద్వారా విస్తరిస్తున్నాం. కర్నూలు, అనంతపురంలో పునరుత్పాదక ఇంధనం, కడప-చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ప్రకాశంలో సీబీజీ, కృష్ణా-గుంటూరులో రాజధాని అమరావతిని అభివృద్ధి చేస్తున్నాం. ఆసియాలోనే తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ త్వరలో అమరావతికి రానుంది. అదేవిధంగా ఉత్తరాంధ్ర ఫార్మా, కెమికల్, డేటా, స్టీల్ హబ్‌గా అభివృద్ధి చెందుతోంది" అని ఆయన పేర్కొన్నారు.

విశాఖ... మా మనసుకు దగ్గరైన నగరం

విశాఖపట్నం ఎల్లప్పుడూ తమ మనసుకు దగ్గరగా ఉంటుందని లోకేశ్ అన్నారు. "2019లో రాష్ట్రవ్యాప్తంగా మాకు ఎదురుగాలి వీచినా, విశాఖ ప్రజలు మాకు అండగా నిలిచారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో ఎంపీగా భరత్ గెలిచారు. ఎమ్మెల్యేలుగా పల్లా శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు విజయం సాధించారు. విశాఖ భవిష్యత్ నగరం కాబోతోంది. ఈ నగరాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వం

ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు మూడు ప్రధాన కారణాలను చూస్తున్నారని లోకేశ్ విశ్లేషించారు. మొదటిది 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్', రెండోది చంద్రబాబు సమర్థ నాయకత్వం, మూడోది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పనిచేస్తున్న 'డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్' ప్రభుత్వం అని అభివర్ణించారు. "నమో అంటే ఇప్పుడు నరేంద్ర మోదీ మాత్రమే కాదు, నాయుడు-మోదీ. వీరిద్దరి నాయకత్వంలో భారత్ ప్రపంచంలోనే నంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందనడంలో సందేహం లేదు" అని ఆయన అన్నారు.

ఉప ఎన్నిక ఎలా జరిగిందో అందరికీ తెలుసు

ఆయన నివాసంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ..మాగంటి సునీత చివరి వరకు పోరాటం చేశారని కొనియాడారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి స్పెషల్ థాంక్స్ చెప్పారు. ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీనే గెలుస్తుందని అన్ని సర్వేలు చెప్పాయని.. చివరి మూడు రోజుల్లో ఏం జరిగిందో ప్రజలకు తెలుసని అన్నారు.ఈ ఎన్నికతో రాష్ట్రంలో ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ పార్టీనే అనే విషయం స్పష్టమైందన్నారు. రాజకీయాలకు మాగంటి సునీత కొత్త అయినప్పటికీ అధికార పార్టీకి గట్టి పోటీ ఇచ్చారని కామెంట్ చేశారు. ఆరు గ్యారంటీల అమలు విషయంలో రేవంత్ సర్కార్ చేసిన మోసాన్ని సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లామని అన్నారు. ఈ ఎన్నిక ఎలా జరిగిందో అందరికీ తెలిసిందేనని ..అభ్యర్థి తమ్ముడికే మూడు ఓట్లు ఉన్నాయని అన్నారు. ఏదే ఏమైనా ప్రజా తీర్పును శిరసా వహించాలని.. ఈ ఫలితంతో నిరాశ చెందాల్సిన అవసరం లేదన్నారు. రాబోయే రోజుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ నామరూపాలు లేకుండా పోతుందని.. ఆ విషయంలో నేడు బిహార్ ఎన్నికల్లో సుస్పష్టం అవుతోందని కేటీఆర్ అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ ప్రయోజనాల కోసం ప్రతిపక్షంగా తమ పాత్రను కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. నిర్విరామంగా కృషి చేసిన కేసీఆర్ బృందానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో కష్టాలకోర్చి పనిచేసిన కార్యకర్తలకు ఆయన నమస్సులందించారు .జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ గెలుపొందాలని స్థానిక నాయకత్వం ఎంతో శ్రమించిందని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయం తామేనని ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ఇకపై ప్రజా సమస్యలపై తమ పార్టీ పోరాటం చేస్తుందని ఆయన ఉద్ఘాటించారు. వ్యక్తిగత సమస్యలు ఉన్నప్పటికీ పార్టీ కోసం కార్యకర్తలు, నాయకులు ఎంతో ఉత్సాహంగా పనిచేశారని కేటీఆర్ అన్నారు. గత రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ సమర్థవంతమైన పాత్ర పోషిస్తోందని ఆయన అన్నారు.మాగంటి సునీతకు రాజకీయ అనుభవం లేకపోయినా ఎంతో కష్టపడ్డారని ఆయన ప్రశంసించారు. ఒక విధంగా ఆమె పోరాటమే చేశారని కొనియాడారు. గత రెండేళ్లుగా బీఆర్ఎస్ ప్రతిపక్ష పార్టీగా అద్భుతమైన పాత్రను పోషిస్తోందని ఆయన పునరుద్ఘాటించారు. ప్రజా సమస్యలను ప్రధానంగా ఎంచుకొని పోరాడుతున్నామని తెలిపారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఉప ఎన్నికల్లో తాము ఎంతో నిజాయతీగా పోరాడామని ఆయన స్పష్టం చేశారు.ఈ ఎన్నికలు ఎలా జరిగాయో అందరికీ తెలుసని ఆయన అన్నారు. వాటి గురించి తాను మాట్లాడదలుచుకోలేదని అన్నారు. ప్రచారం ముగిసే వరకు ఒక విధంగా, ముగిసిన తర్వాత మరో విధంగా జరిగాయని ఆయన అభిప్రాయపడ్డారు. 2014 నుంచి 2023 మధ్య ఏడు ఉప ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ ఒక్క దాంట్లో కూడా గెలవలేదని గుర్తు చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీకి ఒకటి రెండు కార్పొరేటర్ సీట్లు మాత్రమే వచ్చాయని ఆయన గుర్తు చేశారు.ప్రజా సమస్యలను, ఆరు గ్యారెంటీలను, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకువెళతామని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్ని రకాలుగా కవ్వించే ప్రయత్నం చేసినా సంయమనం పాటించామని ఆయన వెల్లడించారు. తమ హయాంలో జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం రూ. 5 వేల కోట్లు ఇచ్చామని పేర్కొన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ప్రజా సమస్యలపై పోరాటానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయ్యే వరకు శ్రమిద్దామని ఆయన అన్నారు.జాతీయస్థాయిలో చూస్తే బీఆర్ఎస్ ఉనికి కోల్పోయే పరిస్థితి వచ్చిందని వస్తున్న విమర్శలను ఆయన ఖండించారు. బీఆర్ఎస్‌కు ఈ ఉప ఎన్నిక ఒక చిన్న ఎదురుదెబ్బ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. అధికార పార్టీ ఎన్నో ప్రలోభాలు పెట్టినా దీటుగా ఎదుర్కొని మంచి ఓటింగ్ సాధించామని అన్నారు. దొంగ ఓట్ల గురించి తాము స్పష్టమైన ఆధారాలు ఇచ్చామని, పోలింగ్ రోజు కూడా మాగంటి సునీత ఈ వ్యవహారాన్ని బయటపెట్టారని ఆయన గుర్తు చేశారు.ఫిరాయింపు ఎమ్మెల్యే విషయమై బెంగాల్‌లో హైకోర్టు స్పష్టమైన తీర్పు వెలువరించిందని ఆయన ప్రస్తావించారు. రాష్ట్రంలో కూడా పదిచోట్ల ఉప ఎన్నికలు రావాల్సిందేనని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఒక్క ఉప ఎన్నికకే కాంగ్రెస్ చాలా కష్టపడిందని, ఇక పదిచోట్ల ఉప ఎన్నికలు వస్తే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను తీసుకువస్తారేమోనని ఆయన వ్యాఖ్యానించారు. 'ఆర్-ఎస్ బ్రదర్స్' 'పరస్పర సహకారంతో బాగా పనిచేశారని ఎద్దేవా చేశారు. ఈ ఉప ఎన్నికలో అది స్పష్టంగా కనిపించిందని ఆయన అన్నారు.

నరేంద్ర మోడీ నాయకత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసమే ఈ ఫలితాలు

దీంతో బిహార్‌లో ఎన్డీయే కూటమి అధికారం ఖాయం అయింది. ఈ పలితాలపై కూటమిలోని పార్టీలు స్పందిస్తూ.. శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ క్రమంలోనే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే భారీ విజయంపై జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ప్రజలు స్పష్టమైన, దృఢమైన తీర్పు ఇచ్చారని, అభివృద్ధి లక్ష్యంగా కొనసాగుతున్న పరిపాలనకు ఈ ఫలితాలు పెద్ద మద్దతు అని ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసమే ఈ ఫలితాలు స్పష్టంగా చెబుతున్నాయన్నారు. ఎన్డీయే కూటమిలోని అన్ని పార్టీల నాయకులను ప్రత్యేకంగా అభినందించిన పవన్ కళ్యాణ్, BJP, JDU, లోక్ జనశక్తి పార్టీ నాయకత్వాలు ఈ భారీ విజయానికి అర్హులైన శుభాకాంక్షలు అందుకోవాలని అన్నారు. బీహార్ ప్రజలు అభివృద్ధి, శాంతి, మంచి పాలన కోసం ఓటు వేశారని, ఈ ఫలితం వారి ఆశయాలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. జనసేన తరఫున ఎన్డీయే సారథ్యానికి పూర్తి మద్దతు కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన ఒక ట్వీట్ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. #OperationAranya (ఆపరేషన్ అరణ్య) అనే హ్యాష్‌ట్యాగ్‌తో ఆయన పెట్టిన పోస్ట్, ఎర్రచందనం స్మగ్లింగ్‌పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడానికి సిద్ధమవుతోందనే బలమైన సంకేతాలను ఇస్తోంది. శేషాచలం, తూర్పు కనుమల్లో సహజ వనరుల దోపిడీపై ఆయన చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి.కొంతకాలం క్రితం తాను 'ది వైల్డ్ ఈస్ట్' అనే పుస్తకాన్ని చదవడం ప్రారంభించానని, అందులోని వివరాలు తనను తీవ్రంగా ఆశ్చర్యపరిచాయని పవన్ కల్యాణ్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. "వ్యవస్థ కళ్లెదుటే శేషాచలం, తూర్పు కనుమల్లోని ఎర్రచందనం, మన అమూల్యమైన సహజ సంపదను

రేణిగుంట విమానాశ్రయం లో భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి సాదర వీడ్కోలు

శ్రీ వేంకటేశ్వర స్వామి జ్ఞాపికను అందచేసిన తిరుపతి జిల్లా కలెక్టర్.

రేణిగుంట,నవంబర్ 15 (శ్రీచక్ర): తిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటన ముగించుకుని నేటి శనివారం ఉదయం రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగుపయనమైన గౌరవ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ కి సాదర వీడ్కోలు లభించింది. హైకోర్టు రిజిస్ట్రార్ పార్థసారథి, చిత్తూరు జిల్లా ఉమ్మడి డిస్ట్రిక్ జడ్జి అరుణ సారిక, తిరుపతి మూడవ అదనపు జిల్లా జడ్జి గురునాథ్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, తదితరులు భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సాదర వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా గౌరవ భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి కి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఎంతో ప్రసిద్ధి గాంచిన ఏర్పేడు మండలం మాధవమాల ఉడ్ కార్వింగ్ ఆర్టిజాన్ క్లస్టర్ నందు తయారు చేయబడిన శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమ జ్ఞాపికను అందించారు.

రేషన్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు

అవకతవకలు ఉంటే చర్యలు తప్పవు

తహసీల్దార్ కే.జే జే రావు వెల్లడి

కోట నవంబర్ 15 (శ్రీ చక్ర): కోట మండలంలోని తిమ్మనాయుడు,కోట,కొక్కుపాడు గ్రామాల్లో ఉన్న రేషన్ షాపు దుకాణాలను సోమవారం తహసీల్దార్ కటారి.జయ జయ రావు ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సదరు చౌక ధరలు దుకాణం వారికి సూచనల అందజేసి,రేషన్ షాపుల్లో అధికంగా నగదు వసూలు చేస్తున్నారా అనే కోణంలో రేషన్ లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. రేషన్ సరుకులు యొక్క రిజిస్టర్ తీరు ను క్షుణ్ణంగా పరిశీలించారు. అంతేకాకుండా నిత్యావసర సరుకులు తూకం తక్కువగా ఉండాయని తెలుసుకోవడం జరిగిందని తహసీల్దార్ కే.జే జే రావు తెలిపారు. ఈ క్రమంలో అవకతవకలు ఉంటే అలాంటి డీలర్లు పై కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

దువ్వూరి సుబ్బమ్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి.

ఎం బి సి అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు.

రామచంద్రపురం, నవంబర్ 15 (శ్రీచక్ర): స్వాతంత్ర్య సమరయోధురాలు ,దేశబాంధవి దువ్వూరి సుబ్బమ్మ 145 వ జయంతి సందర్భంగా శనివారం ద్రాక్షారామలో ఆమె చిత్రపటానికి నియోజకవర్గం ఎం.బీ.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం యాట్ల మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని జైలు కెళ్ళిన తొలి ఆంధ్ర మహిళ. 1880 నవంబర్ 15 న ద్రాక్షారామ లో బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన సుబ్బమ్మ కు చిన్న తనంలో వివాహం జరిగింది. ఆమె భర్త మరణించడంతో దేశ స్వాతంత్ర్య కోసం ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. 1923 కాకినాడ లో జరిగిన స్వాతంత్రోద్యమ సభలో పాల్గొని అనర్గళంగా మాట్లాడిన ప్రసంగానికి మహాత్మా గాంధీ ఆనందంతో పులకరించి ఆమెకు దేశ బాంధవి అనే బిరుదు ఇచ్చారని తెలిపారు. సుబ్బమ్మ జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఈసంధర్భంగా ఆయన డిమాండ్ చేశారు. త్వరలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ వ్రాస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల రమణ శాస్త్రి, మేడిశెట్టి శ్రీనివాస్, కొప్పిశెట్టి కొండలరావు, షేక్ అబ్బాస్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

హాసన్ బాధ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర.

రామచంద్రపురం, నవంబర్ 15 (శ్రీచక్ర): రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ప్రతీ నెలా మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ శనివారం వ్యక్తిగత,సమాజ పరిశుభ్రత అనే ఇతివృత్తంతో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది వ్యక్తిగత శుభ్రత లో భాగంగా చేతులు శుభ్రతపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా సచివాలయం సిబ్బంది సమాజ శుభ్రతపై అవగాహన కల్పిస్తూ,పబ్లిక్ పరిసర ప్రాంతాల్లో మల మూత్ర విసర్జన చేయరాదని, ఏ విధమైన వ్యర్థ పదార్థాలు వేయరాదని గ్రామస్థులకు సూచించారు. సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు సూచన మేరకు పారిశుద్య కార్మికులు గ్రామంలో పలు చోట్ల శానిటేషన్ పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ, రెవిన్యూ,సచివాలయం,ఆరోగ్య సిబ్బంది వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంధాలయాలు ప్రజలకు ఉపయోగపడే దేవాలయాలు.

రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ రాజు.

రామచంద్రపురం, నవంబర్ 15 (శ్రీచక్ర): గ్రంధాలయాలు ప్రజలకు ఉపయోగపడే దేవాలయాలని రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ కే వి ఆర్ ఆర్ రాజు అన్నారు. శనివారం రామచంద్రపురం పట్టణంలోని ప్రథమ శ్రేణి శాఖా గ్రంధాలయములో నిర్వహించుచున్న 58 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేసారు. ఈ పుస్తక ప్రదర్శనను మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్.ఆర్.రాజు, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంధాలయాలు ప్రజలందరికి ఉపయోగపడే దేవాలయాలని, మనకు కావలసిన పుస్తకాలను కంప్యూటర్ ద్వారా చదవడం కన్నా గ్రంధాలయానికి వచ్చి మనకు నచ్చిన పుస్తకం నేరుగా చదవడం వల్ల ఎంతో మానసిక వికాసం వస్తుందని, విద్యార్థులందరూ కూడా నైతికతతో కూడిన విద్యను అలవరచుకోవాలని సూచించారు . మండల విద్యాశాఖాధికారిణి వి నాగేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులంతా ప్రతి రోజూ కాకపోయిన వారానికి ఒక సారి గ్రంధాలయానికి రావాడం , పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ ఉద్యోగులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పాఠకులు, వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు సీనియర్స్,జూనియర్స్ విభాగంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు .ఈ పోటీలలో సుమారు 94 మంది విద్యార్థులు పాల్లొన్నారు.

మండలం లో స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ్ర కార్యక్రమం.

జీలుగుమిల్లి నవంబర్ 15(శ్రీ చక్ర): పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఇన్చార్జి డిప్యూటీ ఎంపిడిఓ ఎల్. రవి కుమార్ పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర ,స్వర్ణాంధ్ర కార్యక్రమం లో భాగంగా కామయ్య పాలెం,దర్భగూడెం,పి. అంకంపాలెం గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది తో పరిసరాలను పరిశుభ్రం చేశారు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా రోగాలు దరి చేరవని వైద్య సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు సున్నం ఉషారాణి ,బోడిక.భోగేశ్వరావు,ఎంపిటిసి లు సురేష్, శ్రీను,పంచాయతీ అభివృద్ధి అధికారులు, ఆరోగ్య సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు..

రాజమండ్రి ఎంపీ పురందేశ్వరికి మోడరన్ ఫౌండేషన్ ప్రజాబంధు పురస్కారం

మోడరన్ అధినేత జి వి రావు చేతుల మీదుగా అందజేత.

జి వి రావుని అభినందించిన ఎంపీ.



రామచంద్రపురం, నవంబర్ 15(శ్రీచక్ర): రాజమండ్రి ఎంపీ,బిజెపి అగ్రనాయకురాలు దగ్గుపాటి పురందేశ్వరికి రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు శనివారం మోడరన్ ఫౌండేషన్ తరపున అనకాపల్లి బిజెపి ఇంచార్జ్ కర్రి చిట్టిబాబు సమక్షంలో ప్రజాబంధు పురస్కారాన్ని అందజేసారు. ఈ సందర్భంగా జి.వి రావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్.టి.రామారావు కుమార్తెగా జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో తన వాణి వినిపించిన ఎంపీ పురందేశ్వరి తెలుగు వారందరికీ గర్వకారణం అన్నారు. మోడరన్ ఫౌండేషన్ తరపున ఎంపీ పురందేశ్వరికి పురస్కారం అందజేయడం ఆనందంగా ఉందని ఆయన ఈసంధర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జి. వి. రావుతో ఎన్టీఆర్ ట్రస్టుకు గల అనుబంధాన్ని ఎంపీ పురందేశ్వరి గుర్తుతెచ్చుకున్నారు. అనంతరం ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో విద్యావ్యాప్తికి విశేషమైన కృషి చేస్తున్న మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.వి. రావు పలువురికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు . విద్యారంగంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో జి.వి రావు మోడరన్ ఫౌండేషన్ తరపున పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మోడరన్ ఫౌండేషన్ తరపున త్వరలో ప్రారంభించనున్న యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ హ్యూమానిటీ క్లబ్ వివరాలను జి.వి.రావు ఎంపీ పురందేశ్వరికి వివరించారు. హ్యూమానిటీ క్లబ్ కు సంబంధించి ప్రతి విషయాన్ని ఎంపీ పురందేశ్వరి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. మంచి సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని జి. వి.రావును ఎంపీ పురందేశ్వరి ఈ సందర్భంగా అభినందించారు. అలాగే గత నాలుగున్నర దశాబ్దాలుగా ప్రత్యేకించి బాలిక విద్యా వ్యాప్తికి మోడరన్ విద్యాసంస్థలు చేస్తున్న కృషి హర్షణీయమని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు.

ఆదివాసుల దైవం బిర్సాముండా.

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది.

బిజెపి ఆధ్వర్యంలో ఆదివాసి బిర్సాముండా జయంతి.

కాజులూరు, నవంబర్ 15(శ్రీచక్ర): చిన్న వయసు నుండి నాయకత్వ లక్షణాలు కలిగి, ప్రజల పట్ల నిస్వార్థమైన ప్రేమ ఆప్యాయతలు గల బిర్సా ముండ ఆదివాసులు దైవం అని కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు అన్నారు. ఈమేరకు శనివారం ఆయన జయంతి సందర్భంగా రామచంద్రపురం నియోజవర్గం ద్రాక్షారామంలో పలు చోట్ల జరిగిన కార్యక్రమాల్లో సలాది వీరబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చిరస్థాయిగా గుర్తింపు పొందిన ఆదివాసీ నాయకులు,బిర్సాముండా, జయంతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపుమేరకు బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ద్రాక్షారామంలో మండల అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ అధ్యక్షతన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు హాజరయ్యారు. శ్రీకృష్ణ మాట్లాడుతూ అడవి ప్రజలైన గిరిజనులకు ఆధ్యాత్మిక, సామాజిక నాయకత్వాన్ని అందించిన మహానుభావుడని. అతని జీవితం, శక్తివంతమైన పోరాటమని, ఆ పోరాటం భారతదేశ ఉత్తర ప్రాంత ఆదివాసీల చరిత్రలో మహత్తరమైన అధ్యాయంగా నిలిచిందని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు మాట్లాడుతూ బిర్సా ముండా 1875 నవంబర్ 15న ప్రస్తుత జార?ండ్ రాష్ట్రంలోని ఖుంటీ జిల్లా, ఉలిహత్ గ్రామంలో సుగుణా ముండా, కర్మీ దంపతులకు జన్మించారని అతని బాల్యం ఎంతో పేదరికంలో సాగిందని. అయితే, చిన్నప్పటి నుంచే అతనిలో నాయకత్వ లక్షణాలు, ప్రజల పట్ల నిస్వార్థమైన ప్రేమ కనిపించేవని ఆదిశగానే ఆయన తన పోరాటపటిమను చూపించి, ఆదివాసీలకు దైవంగా మారారని అలాంటి మహనీయుల చరిత్రను తెలుసుకుని మనం కూడా స్ఫూర్తిని పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షారామం రూరల్ మండలం ప్రధాన కార్యదర్శిలు, బిజెపి శ్రేణులు,ప్రజలు పాల్గొని ఘన నివాళులర్పించారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం పదిలం.

రామచంద్రపురం ఆర్టీసీ డిపో మేనేజర్ భాస్కర రావు.

డిపోలో పరిశుభ్రతపై సిబ్బందితో ప్రతిజ్ఞ.

రామచంద్రపురం, నవంబర్ 15(శ్రీచక్ర): వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యం పదిలంగా ఉంటుందని రామచంద్రపురం ఆర్టీసీ డిపో మేనేజర్ పేపకాయల భాస్కరరావు పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ కార్యక్రమం కింద నిర్దేశించిన "వ్యక్తిగత సమాజ పరిశుభ్రత" అంశాన్ని రామచంద్రపురం డిపోలో సమగ్రంగా అమలు చేయాలని సూచించారు. ఈసంర్భంగా మేనేజర్ మాట్లాడుతూ పరిశుభ్రత అనేది కేవలం వ్యక్తిగత అలవాటు మాత్రమే కాదని అది సమాజ అభివృద్ధికి, డిపో ప్రతిష్టకు దేశ ప్రగతికి దారితీసే గొప్ప బాధ్యత అన్నారు. వ్యక్తిగత శుభ్రతను కచ్చితంగా పాటించడం ద్వారా మన ఆరోగ్యం బాగుగా ఉంటుంది, తద్వారా మన పని సామర్థ్యం పెరుగుతుందన్నారు. డిపో పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులకు మన నుంచి ఒక మంచి సందేశం వెళ్ళుతుంది న్నారు. పరిశుభ్రమైన డిపో ప్రయాణికుల విశ్వాసాన్ని పెంచి, కార్పొరేషన్ ప్రతిష్టను మరింతగా పెరుగుతుందని అన్నారు. బహిర్గతంగా మూత్ర విసర్జన, చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేయడం వంటి అనుచిత ప్రవర్తనలను పూర్తిగా నివారించాలని సూచించారు. ఇలాంటి చర్యలు చేస్తే కనబడిన వారిని ఎవరినీ బాధపెట్టకుండా, సున్నితంగా, మర్యాదపూర్వకంగా తప్పుబట్టి పరిశుభ్రతపై చైతన్యం కల్పించాలని దీనికి మనందరం కట్టుబడి ఉండాలని సూచించారు. పబ్లిక్ టాయిలెట్స్‌ను సక్రమంగా ఉపయోగించి శుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత,సమాజ పరిశుభ్రత పెరిగితే దేశాభివృద్ధి వేగవంతమవుతుందని అందరితోనే సాధ్యం మౌతోందన్నారు. రామచంద్రపురం డిపోలో పరిశుభ్రతపై ప్రతిజ్ఞ. రామచంద్రపురం డిపో ఉద్యోగిగా, వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ,డిపోను శుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు బాధ్యతతో వ్యవహరిస్తానని ఈసందర్భంగా సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.

పరిశుభ్రమైన సమాజం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు ఖచ్చితంగా పాటించాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, నవంబర్ 15 (శ్రీచక్ర): పరిశుభ్రమైన సమాజం ఆరోగ్యవంతమైన సమాజానికి దారితీస్తుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామ పంచాయతీలో "వ్యక్తిగత మరియు సమాజ పరిశుభ్రత" అనే థీమ్ తో నిర్వహించిన ర్యాలీ లో కలెక్టర్ పాల్గొని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల 3 వ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.. అందులో భాగంగానే ఈరోజు వ్యక్తిగత మరియు సమాజ పరిశుభద్రత అనే థీమ్ తో కార్యక్రమాలు చేసుకుంటున్నామన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా మొక్కలు నాటడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి, ప్లాస్టిక్ వాడకం ఎలా తగ్గించాలి, నీటిని, నీటి వనరులను ఎలా వాడుకోవాలి, నీటి వనరులను ఎంత పరిశుభ్రంగా ఉంచాలనే దాని మీద కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా ఈరోజు కార్యక్రమంలో వ్యక్తిగత మరియు సామాజిక పరిశుభ్రత గురించి కూడా మాట్లాడుకోవడం జరుగుతుందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సమాజ పరిశుభ్రతను ప్రతి ఒక్కరు ఖచ్చితంగా పాటించాలన్నారు. ప్రతి రోజు 2 సార్లు స్నానం చేయాలన్నారు. వారానికి ఒకసారి గోర్లను కట్ చేసుకోవాలన్నారు.. తినే ముందు, తిన్న తర్వాత ఖచ్చితంగా హ్యాండ్ వాష్ చేసుకోవాలన్నారు. మొదటి నుంచి అలవాట్లు నేర్పిస్తే ఖచ్చితంగా జీవితాంతం ఇలాంటి అలవాట్లు పాటిస్తారని కలెక్టర్ తల్లి తండ్రులకు సూచించారు. ప్రభుత్వ సహాయంతో టాయిలెట్స్ నిర్మిస్తున్నామని, అయితే వాటిని కట్టెలు, కోళ్లు ఉంచడానికి ఉపయోగిస్తున్నారన్నారు. మహిళలు రాత్రిపూట టాయిలెట్ అవసరమైనప్పుడు బయటికి వెళ్లిన సమయంలో కుక్కలు కరవడం, లేకపోతే పాములు కరవడం లేకపోతే ఇంకేదైనా ఇబ్బంది ఎదుర్కోవడం లాంటివి జరిగే అవకాశం ఉన్నందున ప్రభుత్వం అలాంటి సమస్యలు తలెత్తకుండా టాయిలెట్స్ నిర్మాణం చేసి ఇస్తున్నారని, కాబట్టి ప్రజలు టాయిలెట్ లను ఉపయోగించుకోవాలని కలెక్టర్ కోరారు. మలవిసర్జన బయట చేస్తే మట్టిని, నీటిని రెండిటిని కలుషితం చేసినవారు అవుతారన్నారు. దానివల్ల ఎన్నో రకాల జబ్బులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. మనం ఇప్పటికే చాలావరకు మట్టిని, నీటిని, గాలిని కాలుష్యం చేసినందుకు గాను ప్రతి 10 మందిలో 5 మందికి క్యాన్సర్ ఉంటుందన్నారు. రాబోయే తరం పిల్లలకు ఆస్తులు ఇవ్వడం కన్నా ముఖ్యంగా మట్టిని, నేలని, గాలిని, నీటిని సంరక్షించుకొని వారికి ఇవ్వాలన్నారు..అందుకు గాను మనం ప్లాస్టిక్ వ్యర్థాల్ని జాగ్రత్తగా తడి, పొడి చెత్తగా వేరు చేసుకొని శానిటేషన్ వర్కర్స్ కి ఇవ్వాలన్నారు.. ఇంటి బయట చెత్త పడేయకుండా ప్రతి రోజు డోర్ టు డోర్ కలెక్షన్ కోసం వచ్చే సిబ్బందికి చెత్తను ఇవ్వాలన్నారు. ఈ ప్రాంతంలో కొంచెం నీరు ఉన్నా కూడా వరి పండిస్తున్నారని, వరి పంట ఎక్కువ నీటిని వినియోగించుకుంటుంది కాబట్టి ఉన్న నీటిని మనం జాగ్రత్తగా వాడుకోవాలంటే వరి పంట కాకుండా, కందులు, శనగలు, ఆముదం లాంటి పంటలను పండించినట్లయితే తక్కువ నీటిని వాడడంతో పాటు మంచి పంటను పండించుకోగలుగుతామని, మంచి ధర కూడా ఆ పంటలకు వచ్చే అవకాశం ఉంటుందన్నారు.. పెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్, యూరియా లాంటివి కూడా ఇక్కడ ఎక్కువగా వాడుతున్నారని వాటి ద్వారా కూడా మన మట్టి కలుషితం అవుతుందన్నారు. ఎక్కడైతే నీటి వసతులు బాగా ఉన్నాయో అక్కడ పెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్, యూరియా లాంటివి ఎక్కువగా వినియోగించకుండా ఆర్గానిక్ ఫార్మింగ్ చేయాలన్నారు.. పూర్తిగా రసాయనాలు వాడకుండా ప్రకృతి వ్యవసాయం చేసినట్లైతే దిగుబడి బాగా వస్తుందని, ఆ పంటకు ధర బాగా వస్తుందని, అలాగే దాని సెల్ఫ్ లైఫ్ ఎక్కువ ఉంటుంది కాబట్టి పంట కూడా పాడవకుండా ఉంటుందన్నారు.. ప్రకృతి వ్యవసాయం కొరకు 4 వేలు పెట్టుబడి పెడితే 60 వేల నుండి 70 వేల రూపాయల వరకు లాభం వచ్చే అవకాశం ఉందన్నారు.. అంతే కాకుండా రైతులు ఒక పంట వేసి దాని మీదే ఆధారపడి ఉండకుండా రెండు, మూడు పంటలు వేసినట్లయితే ఒక పంటకు నష్టం వచ్చినా, ఇంకో పంటకు లాభం వచ్చే అవకాశం ఉంటుందన్నారు.. అదే విధంగా ఇక్కడ గొర్రెలు ఎక్కువ పెంచుకుంటూ ఉన్నారని, ఆవులను కూడా పెంచుకోవాలని, ఆదాయం మరింత వచ్చే అవకాశం ఉంటుందన్నారు. కర్నూలు జిల్లాలో అక్షరాస్యత 56 శాతం మాత్రమే ఉందన్నారు. ఇక్కడ కొంతమంది వలసలు వెళ్ళిపోతున్నారని, వలసలు వెళ్ళే సమయంలో పిల్లల్ని కూడా వారితో తీసుకొని వెళ్ళిపోతున్నారని, ఆ విధంగా చేయడం ద్వారా పిల్లలు కూడా భవిష్యత్తులో కూలి పనులకు వెళ్ళే పరిస్థితి చేసే వారవుతారన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం పిల్లలు చదువుకు ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో సీజనల్ హాస్టల్ లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, వలసలకు వెళ్ళే సమయంలో పిల్లలను మీతో పాటు తీసుకొని వెళ్లకుండా వారిని సీజనల్ హాస్టల్ లో చేర్పించి వారి విద్యకు ఎటువంటి అంతరాయం కలిగించకుండా చూడాలన్నారు.. విద్య అనేది చాలా ముఖ్యం అని, ఎన్ని సమస్యలు వచ్చినా పిల్లల్ని చదివించాలని కలెక్టర్ హాజరైన తల్లి తండ్రులను కోరారు.. అదే విధంగా ఆడపిల్లలకు 10వ క్లాసు అవగానే పెళ్లిళ్లు చేస్తున్నారని, చిన్నప్పుడే పెళ్లిళ్లు చేస్తే ఆరోగ్యపరంగా చాలా సమస్యలు ఎదురుకోవాల్సి వస్తుందని, టీనేజ్ ప్రెగ్నెన్సీ రావడం ద్వారా తల్లి కూడా ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంటుందన్నారు.. అమ్మాయి 18 ఏళ్లు వయసు వచ్చిన తర్వాతే పెళ్లి చేయాలన్నారు.. అమ్మాయిలని, అబ్బాయిల్ని చదివించాలని వాళ్ళకు యుక్త వయస్సు వచ్చిన తర్వాతే పెళ్లి చేయాలన్నారు.. పిల్లల ఆరోగ్యం చాలా చాలా ముఖ్యమని, వారు మంచి ఆహారం తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తరపునుంచి మిడ్ డే మీల్స్ కూడా ఇస్తున్నామన్నారు... పిల్లలకు ఏది మంచి ఏది చెడు అని చేయడంలో పేరెంట్స్ పాత్ర చాలా ఎక్కువ ఉంటుందన్నారు.. పిల్లల జీవితం తీర్చిదిద్దడానికి దిశగా అడుగులు వేసి అందరిని కూడా చదివించాలని కలెక్టర్ కోరారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వంట గదిని పరిశీలిస్తూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందచేయాలని కలెక్టర్ వంట సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిపిఓ భాస్కర్, ఎంపిడిఓ నాగ అనసూయ , తహసిల్దార్ విద్యా సాగర్, డీ ఎల్ డి ఓ రమణ రెడ్డి, సర్పంచ్ బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు..

గీతా జయంతి పోస్టర్లను ఆవిష్కరించిన మాజీ ఎంపీ టీజీ వెంకటేష్

కర్నూలు, నవంబర్ 15 (శ్రీచక్ర): నగరంలోని సంకల్ బాగ్ లో ఉన్న గీతా ప్రచార ధామంలో డిసెంబర్ ఒకటో తేదీ గీతా జయంతి నేపథ్యంలో గీత ప్రచార సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన భగవద్గీత సూక్తులకు సంబంధించిన స్టిక్కర్లను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గీతా ప్రచార సంఘం అధ్యక్షుడు డివి రమణ, వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు గోరంట్ల రమణ, జగన్నాథ గుప్తా, సింహాద్రి రమేష్, ఇల్లూరు రమణ ,మహాబలేష్, నాగోజిరావు, గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ భగవద్గీతను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసేందుకు గీతా ప్రచార సంఘం చేస్తున్న కృషిని అభినందించారు. ఎన్ని యుగాలు గడిచినా భగవద్గీత బోధించిన ఉపదేశాల్లో ఎలాంటి మార్పు లేదని, మనిషి మనుగడను భగవద్గీత నిర్దేశిస్తుందని చెప్పారు. మనిషి ఎలా జీవించాలి అనేది భగవద్గీత మార్గదర్శనం చేస్తుందని వివరించారు .భగవద్గీత సూక్తులను గీతా జయంతి సందర్భంగా స్టిక్కర్ల రూపంలో ఆటోలకు అతికించి ప్రచారం చేయడం అభినందనీయమని చెప్పారు. తమకు ఎన్నో పనులు ఉన్నప్పటికీ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్న ఉద్దేశంతోనే గీతా ప్రచార సంఘం చేపట్టిన కార్యక్రమాల్లో ప్రజాసేవ చేయాలన్న ఉద్దేశంతో ఇంతమంది పాల్గొనడం మంచి పరిణామం అని చెప్పారు .భగవద్గీత బోధనలను ప్రతి ఒక్కరూ పాటించి జీవితంలో ఉత్తమ పౌరులుగా జీవించాలని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ సూచించారు.

ఆశ్రయ ఫౌండేషన్ చైర్మన్ కనుపూరు జగదీష్ ఆధ్వర్యంలో

వెంకన్నపాలెం లో అయ్యప్ప భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం...,

కోట నవంబర్ 15 (శ్రీ చక్ర) :కోట మండల పరిధిలోని వెంకన్నపాళెం గ్రామంలోని గురునాథ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఆశ్రయ ఫౌండేషన్ చైర్మన్,రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కనుపూరు జగదీష్ ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం నిర్వహించారు.ముందుగా ఆలయంలో అయ్యప్పస్వామి పూజ,భజన,అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా కనుపూరు.జగదీష్ విలేకరులతో మాట్లాడుతూ మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులు కఠిన నియయాలతో దీక్ష చేస్తారనీ,అలాంటి అయ్యప్ప భక్తుల కోసం పలువురు దాతల సహకారంతో గ్రామంలోని గురునాథ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.అయ్యప్ప దీక్షలో ఉన్న భక్తులకు,పేదలకు అన్నదానం చేయడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు.భక్తులు,పేదలకు అన్నదానం ఏర్పాటు చేసేందుకు పెద్ద మనసుతో సహకరించిన దాతలకు ఈ సందర్భంగా జగదీష్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలలో కోట మండలంలోని చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన అయ్యప్ప భక్తులు,వెంకటేశ్వర స్వామి మాలధారులు,అత్యంత భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.అదేవిధంగా ఆశ్రయ ఫౌండేషన్ ద్వారా అనాథ ఆశ్రమం కూడా త్వరలోనే నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు.

ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి దేవాంగ కార్పొరేషన్ ఏర్పాటు కు ప్రత్యేక చొరవ చూపండి

ఏపీ మెడికల్ సర్వీసెస్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావుకు విజ్ఞప్తి చేసిన గుత్తి త్యాగరాజు

వరదయ్యపాలెం,నవంబరు 15(శ్రీచక్ర): ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావును డీవీఎంసీ మెంబర్, ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం కన్వినర్ గుత్తి త్యాగరాజు, మర్యాదపూర్వకంగా కలిశారు.చిల్లపల్లి శ్రీనివాసరావు మంగళగిరి జనసేన ఇంచార్జి, జనసేన పార్టీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గా భాద్యతలు నిర్వాహస్తున్నారు.శనివారం సాయంత్రం గుత్తి త్యాగరాజు,జనసేన కార్యాలయంలో ఆయనను కలిసి రాష్ట్ర రాష్ట్రంలో వైద్య వసతుల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్ సేవల బలోపేతం, ప్రజలకు అందుబాటు వైద్యం అందించే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చ జరిగింది. చేనేత రంగం పురోగతి,వృత్తి పరిరక్షణ, చేనేత కార్మికుల సంక్షేమంపై చేనేత జవులి శాఖా జాయింట్ డైరెక్టర్ జి.రాజారావుతో దేవాంగ చేనేత నాయకుడు గుత్తి త్యాగరాజు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.చేనేతకు కావలసిన ప్రభుత్వ మద్దతు, సబ్సిడీలు, మార్కెట్ విస్తరణ, కార్మిక కుటుంబాల అభివృద్ధికి సంబంధించి పలు విషయాలు ఈ సమావేశంలో చర్చకు వచ్చాయి.పేదల ఆరోగ్య సేవలు, చేనేత కార్మికుల సంక్షేమయిరెండింటిపై దృష్టి పెట్టిన ఈ సమావేశాలు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్వహించబడినవని త్యాగరాజు తెలిపారు.దేవాంగ కార్పొరేషన్ ఏర్పాటు కు ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి వీలైనంత త్వరగా విడుదల చేసేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మన్నెముద్దు శ్రీనివాసులు,నాప కుమారస్వామి పాల్గొన్నారు.

జాబ్ మేళాలో ఉద్యోగం పొందిన వారికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే.

పిచ్చాటూరు,నవంబరు 15(శ్రీచక్ర): ప్రతి నియోజకవర్గంలోని యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని , అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ,ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ మరియు సిడాప్ సంయుక్త ఆధ్వర్యంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సహాయ సహకారాలతో ఎంకేటి మహల్, పిచ్చాటూరు నందు జాబ్ మేళా నిర్వహించారు.ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని జాబ్ మేళా ను ప్రారంభించారు. జాబ్ మేళా ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు 20 లక్షలు ఉద్యోగాలలో భాగంగా సత్యవేడు నియోజకవర్గంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహించబడుతుందని తెలియజేశారు.ఇక్కడ ఈరోజు జాబ్ మేళా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన వారికి 13500/- నుంచి 25000/- వరకు వేతన సదుపాయం కలదు అని తెలియజేశారు అదేవిధంగా ఉద్యోగంలో సెలెక్ట్ కాని వారికి త్వరలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ప్రభుత్వ పాలటెక్నిక్ కళాశాల ,సత్యవేడు నందు స్కిల్ హబ్ ఏర్పాటు చేశామని అందులో ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తాను అని తెలియజేశారు.స్థానిక శాసన సభ్యులు మాట్లాడుతూ జాబ్ మేళాకు హాజరైన యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో 15 కంపెనీలు హాజరవడం జరిగినది ఇందులో దాదాపు 750 ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది. కావున హాజరైన యువతీ యువకులు మీకు నచ్చిన కంపెనీలో ఇంటర్వ్యూకి హాజరై ఉద్యోగం పొందాలని గౌరవ ఎమ్మెల్యే తెలియజేశారు.మన సత్యవేడు నియోజకవర్గం లో ప్రతి 90 రోజులకు ఒకసారి సత్యవేడు నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రతి ఒక మండలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా ఒక జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలియజేశారు.ఏపీఎస్-ఎస్డిసి డి ఎస్ డి లో ఆర్. లోకనాథం,మాట్లాడుతూ.. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం కల్పించే దిశగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ జాబ్ మేళాకి 15 బహుళ జాతీయ కంపెనీలు మెగా జాబ్ మేళాకు హాజరుకాగా 212 మంది హాజరవుగా,102 మంది వివిధ కంపెనీలకు ఉద్యోగ (సెలెక్ట్)అర్హత పొందడం జరిగినది అలాగే 21 మంది ఇంటర్వ్యూకు షార్ట్ లిస్ట్ చేశారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ ఎంపీడీవో, పిచ్చాటూరు మండలం,ఇలంగోవన్, ఏఎంసీ చైర్మన్, నాగలాపురం,ఆర్. లోకనాథం,జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి,తిరుపతి జిల్లా,స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు,ఏపీ ఎస్ ఎస్ డి సి తిరుపతి జిల్లా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డెడికేటెడ్ కమిషన్ వేసి-బీసీల సమగ్ర కులగణన జరపాలి.

మార్కాపురం,నవంబర్ 15: శ్రీ చక్ర: మార్కాపుర స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీల జనాభా దామాషా మేరకు చట్టబద్ధ రిజర్వేషన్లు అమలయ్యేలా, రాష్ట్ర ప్రభుత్వం ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సమగ్ర కుల గణన జరిపించాలని,ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ మార్కాపురం నియోజకవర్గం అధ్యక్షులు రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు"బీసీ జనగణన-వర్గీకరణలు జరపకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం సామాజిక న్యాయానికి తూట్లు పొడిచి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడమేనంటూ" హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేయడం అందరికీ తెలిసిందే అన్నారు.అందులో భాగంగా హైకోర్టువారు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి,పంచాయతీరాజ్-పురపాలక శాఖల ముఖ్య కార్యదర్శులకు,రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు నోటీసులు జారీ చేసిందన్నారు.ఆ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్-జస్టిస్ చల్లా గుణరంజన్ లతో కూడిన ధర్మాసనం"పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని, తదుపరి విచారణను ఆరు వారాలకువాయిదా"వేసిందన్నారు.తమ తరపు సీనియర్ న్యాయవాది సత్యప్రసాద్"ప్రతిసారి ఎన్నికల సమయం వచ్చేవరకు జనగణనలో బీసీల కుల గణనను చేయకపోవడంతో,వేలాది పదవులను బీసీలు కోల్పోయేలా తీవ్ర అన్యాయం జరుగుతుందని వాదించారన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల వాగ్దానం మేరకైనా బీసీలకు చట్టసభలలో 33 శాతం, స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలన్నా, ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సరైన ఎంపరికల్ డేటాను సేకరించేలా, సమగ్రంగా బీసీ కులాల జనగణన జరిపించాలన్నారు. అసలు 139 బీసీ కులాలలో ఎవరు-ఎంత శాతం జనాభా ఉన్నారో తెలియకుండా, ఎవరికని-ఎంతెంత రిజర్వేషన్లు అమలు జరుపుతారని వారు ప్రశ్నించారు.బీసీ రిజర్వేషన్లకు మరో అడ్డంకిగా ఉన్న 50 శాతం సుప్రీంకోర్టు పరిమితిని అధిగమించేలా పార్లమెంటుచే మరో చట్టం చేయించాల్సి ఉందన్నారు.ఆపై పెంచిన బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగం షెడ్యూల్డ్ తొమ్మిదిలోపెట్టించాలన్నారు.అలాగే బీసీ కులాలలోని అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం దక్కాలంటే విద్యా ఉద్యోగాలలో ఏ విధంగా ఏబిసిడి వర్గీకరణ జరిగిందో, అదేవిధంగా స్థానిక సంస్థల రిజర్వేషన్లను కూడా వర్గీకరించి మాత్రమే అమలు జరపాల్సి ఉందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగియుటకు అటు-ఇటుగా 6 నెలల వ్యవధిలో ఎన్నికలు నిర్వహించుకునే వేసులుబాటు ఉన్నందున,మొత్తం ప్రక్రియను 2026 ఏప్రిల్ కల్లా పూర్తి చేసి, చట్టబద్ధ బీసీ రిజర్వేషన్లు అమలు జరపాలన్నారు.రాష్ట్రంలో ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ ను అత్యధిక మెజారిటీతో ఎన్నుకున్నందున,కేంద్రంతో సంప్రదించి సదరు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయించి,బీసీల జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు అమలు జరిపి సామాజిక న్యాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో వల్లెపు బాలవేంకటయ్య, తమ్మిశెట్టి నాగశ్రీనివాసులు, తెల్ల గొర్ల కాశయ్య,వల్లెపు వెంకట శివ అనిల్ కుమార్, వల్లపు బాల వెంకటస్వామి, బండ్లముడి కాశయ్య,తమ్మిశెట్టిగాలయ్య,తమ్మిశెట్టనుబ్బయ్య,బండ్లమూడి వెంకటేశ్వర్లు,ముసలయ్య తదితర నాయకులు పాల్గొన్నారు...

టీజీవీ కళాక్షేత్రానికి ఒక పేరు ప్రతిష్ట తీసుకోవడం అభినందనీయం

మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

కర్నూలు, నవంబర్ 15 (శ్రీచక్ర): తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో జీవన సాఫల్య పురస్కారం అందుకొని టీజీవీ కళాక్షేత్రానికి ఒక పేరు ప్రతిష్ట తీసుకోవడం అభినందనీయమని మాజీ రాజ్యసభ సభ్యులు టిజివి కళాక్షేత్రం చైర్మన్ టి జి వెంకటేష్ తెలిపారు. శనివారం సాయంత్రం తన కార్యాలయంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సన్మానము అందుకున్న పత్తి ఓబులయ్య అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టీజీవి కళాక్షేత్రం కార్యవర్గ సభ్యులు పాల్గొన్న సభలో టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కళాక్షేత్రం సాంస్కృతిక నిలయంగా మార్చాలని కోరారు. ఇతర సభ్యులు కళా సేవ చేస్తూ అవార్డులు అందుకోవాలని అభిలాషించారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ తన జీవితంలో ఒక మరచిపోలేని ఘట్టమన్నారు. ఇందుకు కార్యవర్గ సభ్యులు సహకారం ఎంతో ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి యాగంటి ఈశ్వర్, కోశాధికారి కే రామస్వామి, ఉపాధ్యక్షులు సీవీ రెడ్డి, మియా, దాశెట్టి శ్రీనివాసులు కార్యవర్గ సభ్యులు ఇనాయత్, మద్దయ్య, ఈశ్వరయ్య, కెవి రమణ బాల వెంకటేశ్వర్లు రాజారత్నం రమేష్ కాంతారావు సంఘ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మఠంలో కన్నడ సినీ హాస్యనటుడు

మంత్రాలయం , నవంబర్ 15,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం కన్నడ సినీ హాస్య నటుడు సీ.కై చంద్రు కుటుంబ సమేతంగా శనివారం వచ్చారు. .వీరికి ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్,సహాయ పీఆర్వో హొన్నాళ్ళి వ్యాసరాజ్ ఆచార్ లు స్వాగతం పలికారు. వారు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మ ను దర్శించుకుని పూజలు చేసి , మంగళహారతి ఇచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. సాయంత్రం బంగారు రథోత్సవంలో పాల్గొన్నారు.వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థులు శేషవస్త్రం కప్పి , ఫల మంత్రాక్షితలు రాఘవేంద్ర స్వామి మెమేంటో, ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం ద్వారపాలకులు, అనంత స్వామి, ప్రకాష్ స్వామి,పవన్ స్వామి,సెక్యూరిటీ ఇన్చార్జి రమేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పాలన చేతకాకపోతే దిగిపో.

చంద్రబాబుకు వైసిపి నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ సలహా.

మార్కాపురం నవంబర్ 15 శ్రీ చక్ర: మార్కాపురంపరిపాలనచేతకాకపోతేసీఎంపదవికిరాజీనామా చేసి చంద్రన్న దిగిపోవాలని వైసీపీ మైనార్టీ రాష్ట్రఅధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీ భవనాల నిర్వాహణ ప్రభుత్వం చేతిలో ఉంటేనేప్రజలకుమేలుజరుగుతుందనిఆయనపేర్కొన్నారు. ప్రైవేటు పరం చేస్తే పేదలకు వైద్యం ఖరీదుగా మారుతుందన్నారు. మెడికల్ కాలేజీ భవనాల నిర్వహాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం చేతకాకపోతే చంద్రన్న సీఎం పదవికి రాజీనామా చేసి తక్షణం దిగిపోవాలని ఆయన డిమాండ్ చేశారు. వైయస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఎన్నో కార్యక్రమాలు ప్రజల కోసం చేస్తే చంద్రబాబు అధికారంలోటకి వచ్చాక ఒక్క కార్యక్రమం ప్రజల కోసం చేయలేదని ఆయనవిమర్శించారు. టీడీపీ కూటమిసర్కార్ పాలనంతా కార్పోరేట్ శక్తుల కోసమే కొనసాగుతోందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగోలేదని ప్రజలకు ఇచ్చిన హామీలను పంగనామాలు పెట్టే ప్రయత్నం సీఎం చంద్రబాబు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో యావత్తు ప్రపంచ ఆర్థిక పరిస్థితులు తలకిందులైన సమయంలోనూ నాడు సీఎంగా ఉన్న జగన్ ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం అనేక పథకాలు అమలు చేశారని, ఇవ్వని హామీలను కూడా అమలు చేశారని ఆయన గుర్తు చేశారు. జగన్ పాలనను కూటమి పాలనను పోల్చిచూస్తున్న ప్రజలు వైసీపీ ఎపుడు అధికారంలోకి వస్తుందా అని ఎదురుచూస్తున్నారని ఆయన వెల్లడించారు. వచ్చేది వైసీపీ పాలన అని ఆయన జోస్యం చెప్పారు.

విశాఖలో సీఐఐ సదస్సు.. ఏపీకి భారీ పెట్టుబడులు..

బీజేపీ రాష్ట్ర నేత డా. ఏలూరి రామచంద్రారెడ్డి సంతోషం.

మార్కాపురం నవంబర్ 15 శ్రీ చక్ర: మార్కాపురం విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా భారీ అవకాశాల్ని తీసుకొస్తోందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డా. ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం జరిగిన తొలి రోజు సదస్సులోనే ఏపీకి రికార్డు స్థాయిలో పెట్టుబడులు చేరటం రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. మొత్తం 400 ఎంవోయూలు కుదిరి, రూ. 11,91,972 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రావడం ఎంతో హర్షనీయమన్నారు. వీటి ద్వారా 13,32,445 కొత్త ఉద్యోగాలు సృష్టించబోతుండటం రాష్ట్ర యువతకు ఎంతో మేలు చేస్తుందని చెప్పారు.. సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో జరిగిన కార్యక్రమంలోనే 41 ఎంవోయూలు, వాటి ద్వారా రూ. 3.50 లక్షల కోట్ల పెట్టుబడులు మరియు 4.16 లక్షల ఉద్యోగాలు నమోదుకావడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు.. మంత్రుల సమక్షంలో మరో 324 ఎంవోయూలు కుదిరి, వాటి ద్వారా రూ. 8,41,786 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి చేరుతుండటం విశేషం అన్నారు.. అలాగే రెండో రోజు కూడా లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు.. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఎంతో కృషి చేశారని.. ముఖ్యంగా కేంద్రమంత్రులను రాష్ట్రానికి తీసుకొచ్చి ఏపీలో పెట్టుబడుల అవకాశాలను పెంచారని కొనియాడారు.. వారిద్వారా ఈ కార్యక్రమం మహా గొప్పగా విజయవంతం అయిందని అన్నారు.. మాధవ్ గారు మొదటి నుంచి కూడా ఏపీకి పెట్టుబడులు తీసుకురావడంలో ఎంతో శ్రమిస్తున్నారని చెప్పారు.. ముఖ్యంగా కేంద్ర సంస్థలు ఎన్నో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని ఏలూరి.. ఇందులో మాధవ్ గారి పాత్ర కీలకం అని తెలిపారు.. డా. ఏలూరి ఇంకా మాట్లాడుతూ, ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి సహకారం, రాష్ట్రానికి దూరదృష్టి కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు నాయకత్వం, క్రమబద్ధతతో ముందుకు నడిపిస్తున్న నారా లోకేష్ పాత్ర.. ఇవన్నీ కలిసి ఆంధ్రప్రదేశ్‌ను వేగంగా అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌ను పరిశ్రమల కేంద్రంగా మలచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు రాబోయే రోజుల్లో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా కనిపిస్తున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు మంత్రి నారా లోకేష్ , టీజీ భరత్ లకు అభినందనలు తెలిపారు ఏలూరి.

బ్రాండక్స్ కంపినిలో కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ పర్యటన

అచ్చుతాపురం, నవంబరు 15(శ్రీ చక్ర): అచ్యుతాపురం సెజ్‌లోని బ్రాండిక్స్‌ను సందర్శించిన గోయల్,హోం మంత్రి వంగలపూడి అనిత,కొల్లురవింద్ర,అనకాపల్లి ఎం.పి సిఎం రమేష్,యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్,అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్,ఎస్పీ తుహిన్ సిన్హాకంపెనీ ప్రతినిధులు.మంత్రులకు ఎమ్మెల్యే ఎలమంచిలి నియోజకవర్గ సుందరపు విజయ్ కుమార్ .. ఘన స్వాగతం పలికిన కంపెనీ ప్రతినిధులు.బ్రాండెక్స్ కెంపెనీలో కార్మికులు యోగక్షేమాలు అడిగితెలుసుకున్న మంత్రులు.

ఎస్టిపిను త్వరితగతిన పూర్తి చేయాలి

నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

కర్నూలు, నవంబర్ 15 (శ్రీచక్ర): నగరంలోని జమ్మిచెట్టు ప్రాంతంలో ఉన్న మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. జమ్మిచెట్టు వద్దనున్న 10 ఎంఎల్‌డి ఎస్టిపి పనులను శనివారం కమిషనర్ పరిశీలించారు. పనుల పురోగతి, హంద్రీ నది నీటి ప్రవాహం పెరిగే సందర్భాల్లో తీసుకుంటున్న జాగ్రత్తలు వంటి అంశాలపై ఆయన విచారణ జరిపారు. కొత్తగా అడ్మినిస్ట్రేషన్ భవనం నిర్మాణాన్ని చేపట్టాలని, జూన్‌లోగా అన్ని పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కమిషనర్ సమయానికి పనులు పూర్తిచేయడం అత్యవసరమని, నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండకూడదని సూచించారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఈఈ రాంమోహన్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివప్రసాద్, డిఈఈ గంగాధర్, శానిటేషన్ ఇంస్పెక్టర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

కర్నూలు, నవంబర్ 15 (శ్రీచక్ర): వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచితేనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, టౌన్ మోడల్ పాఠశాల విద్యార్థులతో కలిసి కొండారెడ్డి బురుజు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముందుగా కళాశాల మైదానంలో విద్యార్థులతో శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, అనంతరం ర్యాలీ ముగింపులో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కమిషనర్ శుభ్రత అలవాట్లు చిన్నప్పటి నుంచే పెంచుకోవాలని, చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లో వేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి మంచి చర్యలతో నగరం మరింత పరిశుభ్రంగా మారుతుందని అన్నారు. ప్రతి పౌరుడిలో బాధ్యతాయుతమైన ఆలోచన ఉండాలి, అప్పుడు మాత్రమే నగర అభివృద్ధి వేగంగా జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, శానిటేషన్ ఇంస్పెక్టర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నిజమైన శ్రేయస్సు మోక్షమే

గోపూజతో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

కీర్తిరాజదాస్ స్వామి

పగిడ్యాల, నవంబర్ 15 (శ్రీచక్ర): నిజమైన శ్రేయస్సు అంటే మోక్షమేనని, మోహాన్ని నశింపచేసుకోవడమే మోక్షమని, వస్తుప్రీతి సుఖాన్ని అందించకపోగా దుఃఖ కారకమవుతుందని ఇస్కాన్ ధర్మ ప్రచారకులు కీర్తిరాజదాస్ స్వామి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, పగిడ్యాల మండలం, ప్రాతకోటలో వెలసిన శ్రీ మోక్షేశ్వర స్వామి దేవస్థానం నందు గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా వారు శ్రీమద్రామాయణము, మహాభారతం, భగవద్గీత, శ్రీ వేంకటేశ్వర స్వామి అవతార విశేషాల గురించి భక్తులకు వివరించారు. ముగింపు సందర్భంగా భక్తులందరితో సామూహిక కుంకుమార్చన మరియు గోమాతకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ పి. శేషమ్మ, విశ్రాంత వైద్యాధికారి డాక్టర్ పూజారి మోక్షేశ్వరుడు, నందికొట్కూరు స్కాలర్స్ పాఠశాల కరెస్పాండెంట్ కాళ్ళూరి లక్ష్మీ, ఆలయకమిటీ సభ్యులు, భజన బృందం సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మైనర్లు వాహనంతో పట్టుబడితే చర్యలు

ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్



కర్నూలు, నవంబర్ 15(శ్రీచక్ర): మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడితే వాహనం ఇచ్చిన వారికి, తల్లిదండ్రులపై చర్యలుంటాయని కర్నూల్ ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ తెలిపారు. కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో కర్నూల్ నగరంలో లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే మైనర్లపై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మైనర్ డ్రైవింగ్ పై రాజ్ విహార్ సెంటర్ లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిం చారు. లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతున్న మైనర్ల ను పట్టుకున్నట్టు తెలిపారు. మైనర్ లను, వాహనాలను కర్నూల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చి హెచ్చరించిన ట్టు తెలిపారు. మైనర్లు పట్టుబడితే తక్షణమే కర్నూల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తామని, మార్పు రాకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం లైసెన్స్ లే కుండా బండి నడపబోమని మైనర్లచేత ప్రతిజ్ఞ చే యించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నిబంధనల వీడియో షోలు మరియు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు మైనర్లకు చూపించారు. మొదటిసారిగా కౌన్సిలింగ్ చేసి ,రెండవసారి పట్టు బడితే జరిమానాలు విధించనున్నామని ట్రాఫిక్ సిఐ మనసురుద్దీన్ తెలిపారు.

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తి కావాలి

బ్రిటిష్ వారిపై పోరాడి గిరిజన ఉద్యమానికి నాయకత్వం వహించిన భగవాన్ బిర్సా ముండా స్ఫూర్తి ప్రదాత

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

కర్నూలు, నవంబర్ 15 (శ్రీచక్ర): దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తి కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా నిర్వహించిన జన్ జాతీయ గౌరవ దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్తీ ఆబ భగవాన్ బిర్సా ముండా, ఆలూరి సీతారామరాజు, గామ్ గంటందొర, కుడుముల పెద్ద బయన్న, హనుమంతప్ప, బోనంగి పండు పడాల్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, గాం మల్లు దొర తదితర గిరిజన నేతల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...1875 నవంబర్ 15న రాంచీ సమీపంలోని ఉలిహాట్ గ్రామంలో జన్మించిన భగవాన్ బిర్సా ముండా బ్రిటిషర్లు అన్యాయంగా విధించినపన్నుల రద్దు కోసం గిరిజనులను ఏకం చేసి అపూర్వమైన విప్లవ పోరాటం నడిపారని పేర్కొన్నారు. కేవలం 25 ఏళ్ల వయసులోనే ఆయన చేసిన పోరాటం నేటికీ కోటానుకోట్ల మందికి స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. స్వార్థం లేకుండా దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల ఆశయాలను మనం అనుసరించాలన్నారు. కర్నూలు జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో, ఆ ప్రాంత ప్రజల అభ్యున్నతికి ప్రతిఒక్కరూ నిస్వార్థ సేవ చేయాలి. చిన్న సహాయం చేసినా ప్రజలు ఎంతో పెద్దగా భావించే గుణం ఈ ప్రాంతపు ప్రజల్లో ఉందని అన్నారు. వివాదాలు, కక్షలు, సామాజిక విభేదాలు నుండి బయటపడాలంటే విద్యే మార్గం. చదువుతోనే ప్రాంతం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుంది. యువత చదువుతో ఎదగాలని, సమాజానికి ఉపయోగకరంగా మారాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి డి. సురేష్, లంబాడి హక్కుల పోరాట సమితి సభ్యులు కైలాష్ నాయక్, యోగేష్ నాయక్, ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ సభ్యులు చంద్రప్ప, ఎరుకల పోరాట సమితి సభ్యులు ఎరుకల రాజు, ఎస్టిఎఫ్ ఎంప్లాయ్ ప్రెసిడెంట్ రాము నాయక్, మద్దిలేటి, అడ్వకేట్ బాలస్వామి, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ కుషాల్ అన్న , సిబ్బంది మరియు గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులకు పోషకాహారం లోపం లేకుండా మంచి పోషకాహారాన్ని అందించాలి

పిల్లలు వయసుకు తగ్గ బరువు, ఎత్తుకు తగ్గ బరువు ఉండేలా చర్యలు తీసుకోవాలి

పిల్లల ఇళ్ళకు వెళ్ళి తల్లులకు పిల్లల ఆరోగ్యంపై అవగాహన కలిగించాలి

అంగన్వాడీ కేంద్రాల్లో స్థలం ఉన్న చోట కచ్చితంగా కిచెన్ గార్డెన్స్ పెంచాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, నవంబర్ 15 (శ్రీచక్ర): అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులకు పోషకాహారం లోపం లేకుండా మంచి పోషకాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సిడిపిఓ లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుండి మహిళా,శిశు సంక్షేమానికి సంబంధించిన అంశాలపై సిడిపిఓ లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెనుకబడిన కర్నూలు జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించి, పిల్లలకు మంచి పోషకాహారాన్ని అందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకి అంగన్వాడీ కేంద్రాలను తెరవాలని, కేంద్రాలకు పిల్లలందరూ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిల్లలకు పోషకాహారం లోపం లేకుండా, ఎత్తుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ బరువు ఉండేలా మంచి పోషకాహారాన్ని అందించాలన్నారు.. కేంద్రాలు శుభ్రంగా నిర్వహించాలని, అలాగే పిల్లలు కూడా శుభ్రంగా ఉండేలా తల్లులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఎత్తుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ బరువు ను ఎప్పటికప్పుడు చెక్ చేయాలని, ఏదైనా సమస్య ఉంటే డాక్టర్ వద్దకు తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిల్లల ఇళ్ళకు వెళ్ళి తల్లులకు పిల్లల ఆరోగ్యంపై అవగాహన కలిగించాలని, అలాగే పోషకాహారం లోపం, ఎత్తుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ బరువు లేని పిల్లల తల్లులతో వాట్సప్ గ్రూపులు క్రియేట్ చేసి, అందులో పోషకాహారానికి సంబంధించిన వీడియోలు పోస్ట్ చేసి అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిడిపిఓ లు, సూపర్ వైజర్లు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ లు చేయాలన్నారు. వారితో తరచూ సమావేశాలు ఏర్పాటు చేసుకుని సమీక్షలు నిర్వహించుకోవాలన్నారు. స్టాక్ రిజిస్టర్ లు నిర్వహించాలని, తప్పుడు వివరాలు నమోదు చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. శిథిలమైన భవనాల్లో పిల్లలను ఉంచవద్దని, అలాంటి భవనాలు ఉన్న చోటఅద్దె భవనం లోకి వెళ్లాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో స్థలం ఉన్న చోట కచ్చితంగా కిచెన్ గార్డెన్స్ పెంచాలని, అందులో పిల్లలకు పోషకాహారం కోసం ఆకు కూరలు, కాయగూరలు పండించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ ముఖ్యం అని, పిల్లల కోసం కొన్ని వీడియోలు తయారు చేస్తున్నామని, వాటిని అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న టీవీల్లో ప్రదర్శించి పిల్లలకు చూపాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే గర్భవతులకు టేక్ హోమ్ రేషన్ కింద అందిస్తున్న 11 ఐటమ్స్ కచ్చితంగా అందించాలని కలెక్టర్ ఆదేశించారు. టేక్ హోమ్ రేషన్ వచ్చిన రెండు రోజుల్లోపే అందించాలన్నారు. మద్దికెర, హాలహర్వి, మంత్రాలయం మండలాలలో పిల్లలు వయసుకు తగ్గ బరువు అంశంలో వెనుకబడి ఉన్నారని, అలాగే కృష్ణగిరి, కల్లూరు,హాలహర్వి మండలాల్లో ఎత్తుకు తగ్గ బరువు అంశంలో వెనుకబడి పఉన్నారని, ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ అంశంలో మద్దికెర, ఆలూరు, కర్నూల్ అర్బన్ మండలాలు వెనుకబడి ఉన్నాయని, ఈ అంశాల్లో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ ఆయా మండలాలకు సంబంధించిన సిడిపిఓ లను ఆదేశించారు. ఎత్తుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ బరువు అంశాల్లో ప్రత్యేక దృష్టి పెట్టి, రెండు నెలల లోపు పిల్లలందరూ సరైన విధంగా ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఐసిడిఎస్ పిడి విజయ, సిడిపివోలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు గట్టిగా కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, నవంబర్ 15 (శ్రీచక్ర): జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు గట్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో బాల్య వివాహాల నిర్మూలన,వరకట్న నిషేధం అంశంపై సంబంధించి జిల్లా కలెక్టర్ ఆర్డీవోలు,పోలీస్ అధికారులు, ఎన్జీవో లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలపైన విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎడ్యుకేషన్, పోలీస్,స్త్రీ శిశు సంక్షేమ శాఖలతో పాటు ఎన్జీవో లు ఈ అంశంలో కీలకంగా పని చేయాలన్నారు. పాఠశాలల్లో 8 వ తరగతి నుండి 10 వ తరగతి లో ఉన్న విద్యార్థులకు ఉపాధ్యాయులు బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను గురించి పూర్తిగా వివరించాలని చెప్పామని, అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి కూడా పిల్లలకు చెప్పాలని సూచించామని, కలెక్టర్ తెలిపారు. బాల్య వివాహాలు చేస్తే వచ్చే అనర్థాల గురించి తల్లిదండ్రులకు కూడా వివరించాలని కలెక్టర్ సూచించారు. సచివాలయంలో మహిళా పోలీస్ ద్వారా బాల్యవివాహాలు జరుగుతున్న అంశంపై వివరాలు సేకరించి, గ్రామ స్థాయి కమిటీలు ఫాలో అప్ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వరకట్న నిషేధ చట్టం -1961 అమలు పై చర్చిస్తూ, ఎక్కడెక్కడ కేసులు ఎక్కువగా రికార్డు అయ్యాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కర్నూలు మహిళా పోలీస్ స్టేషన్, ఎమ్మిగనూరు, కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్ లో ఎక్కువగా కేసు లు రికార్డు అయ్యాయని ఐసిడిఎస్ పిడి తెలిపారు. వరకట్నం చట్టవిరుద్ధం అయినప్పటికీ, ప్రస్తుత కాలంలోనూ కొనసాగడం పట్ల కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు..ఈ ఈ అంశంలో తల్లిదండ్రుల్లో మార్పు రావాలని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. సమావేశం లో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, కర్నూలు, ఆదోని ఆర్.డి.ఓ లు అజయ్ కుమార్, సందీప్ కుమార్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, , ఐసీడీఎస్ పిడి విజయ, ఎన్జీఓలు పాల్గొన్నారు.

మైనర్ డ్రైవింగ్ చట్ట ప్రకారం నేరం

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, నవంబర్ 15 (శ్రీచక్ర): మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించడం వలన తెలిసి తెలియని డ్రైవింగ్ తో చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే చట్టప్రకారం కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం తెలిపారు. కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమేనని, ట్రాఫిక్ నిబంధనలు , రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు, వాహనాల యజమానులకు సూచించారు.ఏదైనా జరగరాని సంఘటన జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడవలసి వస్తుందని, పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరని లోటన్నారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు గురించి జిల్లాలో పలు ప్రదేశాలలో, పాఠశాలల్లో , కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్ సేఫ్టీ అవేర్ నెస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థి దశ నుంచే అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. మితిమీరిన వేగంతో, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసినా, సైలెన్సర్లు తీసి ద్విచక్ర వాహనాలతో విన్యాసాలు చేసి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించినా చట్టప్రకారం వారి పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రహదారి ప్రమాదాలను అరికట్టి, ప్రజలందరూ సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరాలని , ప్రజలందరూ జిల్లా పోలీసులకు సహకరించాలన్నారు. 2025 జనవరి నుండి అక్టోబర్ వరకు 675 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశారని జిల్లా ఎస్పీ తెలిపారు. మైనర్లు వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి ఆపి మొదటి తప్పిదముగా వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి వదిలివేయడం జరుగుతుందన్నారు. రెండవ సారి నడుపుతూ పట్టుబడితే రూ. 5 వేల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. మైనర్లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడినట్లైతే ఆ వాహన యజమానులు లేదా తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడంతో పాటు , వాహనాలు సీజ్ చేస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

జిల్లాలో 2025 జనవరి నుండి అక్టోబర్ వరకు 675 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశాం

బాదం నూనె కొనే ముందు ఇవి తెలుసుకోండి.. లేకుంటే రిస్కులో పడుతారు..!

ఈ నూనెలో కొన్ని పదార్థాలు ఉంటాయి. అవి కొందరి చర్మానికి పడవు. ఈ నూనె రాసినప్పుడు చర్మం దురద పెట్టడం, ఎర్రగా అవ్వడం, వేడిగా అనిపించడం వంటి ఇబ్బందులు రావచ్చు. సున్నితమైన చర్మం లేదా అలర్జీలు ఉన్నవారికి ఇది అంత మంచిది కాదు. కాబట్టి బాదం నూనె వాడేటప్పుడు మీ చర్మం రకం ఏంటో తెలుసుకోని వాడడం చాలా ముఖ్యం. ఆయిలీ స్కిన్ ఉన్నవారికి బాదం నూనె సరిగ్గా సెట్ అవ్వదు. ఈ నూనె వాడిన తర్వాత మొటిమలు వచ్చే అవకాశాలు ఎక్కువ. ముఖం మీద నూనె ఉండటం వల్ల మురికి పేరుకుపోయి ఇలాంటి సమస్యలు వస్తాయి. కాబట్టి ఆయిలీ చర్మం ఉన్నవారు ఈ నూనె వాడే ముందు జాగ్రత్తగా ఉండాలి. కొందరికి బాదం నూనెలోని పదార్థాలు పడవు, దీనివల్ల అలర్జీ వస్తుంది. అలర్జీ వస్తే ముఖం ఎర్రగా మారడం, దురదతో పాటు వాపు రావడం సాధారణంగా జరుగుతుంది. అలాంటప్పుడు వెంటనే నూనె వాడటం ఆపేయాలి. మొదట కొంచెం నూనెను చిన్న చోట రాసి పరీక్షించి చూడటం మంచిది. బాదం నూనె వాడితే కొందరి ముఖంపై ఉండే సహజమైన మెరుపు తగ్గిపోయినట్లు అనిపిస్తుంది. ముఖం కొంచెం జిడ్డుగా, బరువుగా అనిపించవచ్చు. ఇది ముఖం అందాన్ని తగ్గించి.. చర్మం చిరాకుగా కనిపించేలా చేస్తుంది. అందుకే ఈ నూనెను ముఖంపై ఎక్కువగా రాయకూడదు. ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ నూనె రాసుకొని బయటికి వెళ్తే చర్మం మీద మచ్చలు, రంగు మారడం వంటివి జరగవచ్చు. దీనివల్ల చర్మం వేరేలా కనిపిస్తుంది. ఈ సమస్య రాకుండా ఎండలో వెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి.

గుర్తుంచుకోవాల్సిన విషయాలు

మీ చర్మం రకం తెలుసుకోండి.. మీకు బాదం నూనె సరిపోతుందా లేదా అని ముందుగా తెలుసుకోవాలి. సున్నితమైన లేదా ఆయిలీ చర్మం ఉన్నవారు డాక్టర్‌ను అడిగి సలహా తీసుకోవడం మంచిది.

తక్కువగా వాడండి.. నూనెను కొద్దిగానే రాయాలి. ఎక్కువగా రాస్తే చెడు ప్రభావాలు వచ్చే అవకాశం ఉంది.

అలర్జీ పరీక్ష.. కొత్తగా ఈ నూనె వాడే ముందు చేతిపై కొంచెం రాసి చూడండి. దురద లేదా ఎర్రదనం లేకపోతేనే వాడండి.

మంచి నూనెను ఎంచుకోండి.. మార్కెట్లో చాలా రకాల బాదం నూనెలు ఉంటాయి. వాటిలో మంచి నాణ్యత ఉన్న నూనెనే వాడాలి.

ఎండలో జాగ్రత్త.. నూనె రాసిన తర్వాత ఎండలో ఎక్కువగా తిరగకూడదు.

బాదం నూనె చర్మానికి తేమను, మెరుపును ఇస్తుంది. కానీ అందరికీ ఇది సరిగ్గా పనిచేయకపోవచ్చు. మీ చర్మం రకానికి తగిన జాగ్రత్తలు తీసుకుని వాడితేనే బాదం నూనె మంచి ఫలితాలు ఇస్తుంది. ఎండ నుంచి రక్షణ తీసుకుంటూ తక్కువగా వాడితే మీ చర్మం ఆరోగ్యంగా మెరుస్తుంది.

ఇవి తింటే ఎముకలకు తిరుగుండదు.. మస్తు బలంగా ఉంటాయి..!

మన ఎముకలు బలంగా ఉండాలంటే మనం తినే ఆహారంలో సరైన పోషకాలు ఉండాలి. ముఖ్యంగా కాల్షియం, ఫాస్ఫరస్, విటమిన్ డి వంటివి ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ పోషకాలు లేకపోతే ఎముకలు బలహీనంగా మారి నొప్పిగా ఉంటాయి. ఒక్కోసారి విరిగిపోయే ప్రమాదం కూడా ఉంది. అందుకే ప్రతిరోజు ఈ పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి. గుడ్లలో విటమిన్ డి చాలా ఎక్కువగా ఉంటుంది. ఈ విటమిన్ మన శరీరం కాల్షియంను బాగా గ్రహించడానికి సహాయపడుతుంది. విటమిన్ డి ఉండటం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. గుడ్లు తినడం వల్ల ఎముకలకు కావలసిన కాల్షియం కూడా అందుతుంది. అందుకే ప్రతిరోజు గుడ్లు తింటే ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. బాదం, చియా గింజలు, నువ్వులు వంటి నట్స్‌లో కాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి ఎముకలు బలంగా ఉండటానికి సహాయపడతాయి. వీటిని తరచుగా తినడం వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి. అంతేకాకుండా ఇవి మన శరీరానికి రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. పప్పులలో కాల్షియం, మెగ్నీషియం, జింక్ వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకలకు కావలసిన బలాన్ని ఇస్తాయి. మనం పప్పులు తింటే ఎముకలు బలంగా తయారవుతాయి. ఎముకలకు సంబంధించిన చాలా సమస్యలు ఈ ఆహారం వల్ల తగ్గిపోతాయి. పాలు, పెరుగు, చీజ్ వంటి పాల ఉత్పత్తుల్లో కాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇవి మన శరీరానికి కావలసిన విటమిన్ డి ని కూడా అందిస్తాయి. దీనివల్ల ఎముకలు బలహీనంగా మారడం తగ్గుతుంది. ఎముకలు బలంగా, ఆరోగ్యంగా ఉండటానికి ప్రతి వయసులోనూ ఈ ఉత్పత్తులు తీసుకోవడం మంచిది. సాల్మన్, ట్యూనా వంటి కొవ్వు చేపల్లో విటమిన్ డి, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వీటిని తినడం వల్ల ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలో వాపులు తగ్గి ఎముకలు బలంగా తయారవుతాయి. ఆకుకూరలు తింటే మన ఎముకలకు కావలసిన విటమిన్లు, కాల్షియం అందుతాయి. వీటిని ఎక్కువగా తింటే ఎముకలు బలంగా ఉంటాయి. ఎముకలు బలహీనంగా ఉండటం, నొప్పి వంటి సమస్యలు తగ్గి మనం ఆరోగ్యంగా ఉంటాము. బ్రోకలీలో కాల్షియం, విటమిన్ కె, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఎముకలు బలంగా ఉండటానికి.. శరీరంలో హాని చేసే పదార్థాలను తగ్గించడానికి సహాయపడతాయి. బ్రోకలీ తినడం వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి. కొన్నిసార్లు మార్కెట్లో కాల్షియం, విటమిన్ డి కలిపిన ఆహారాలు కూడా దొరుకుతాయి. వీటిని తినడం వల్ల ఎముకలకు కావలసిన పోషకాలు అందుతాయి. ఈ ఆహారాలు ఎముకల సమస్యలు రాకుండా కాపాడతాయి. ఎముకల ఆరోగ్యం కోసం మనం తినే ఆహారం చాలా ముఖ్యం. ప్రతిరోజు సరైన పోషకాలు తీసుకోకపోతే ఎముకలు బలహీనమవుతాయి. కాబట్టి కాల్షియం, విటమిన్ డి వంటి పోషకాలు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం చాలా అవసరం.

షుగర్ లెవెల్స్ కంట్రోల్లో ఉండాలంటే పచ్చడి తినాల్సిందే..!

పచ్చళ్లలో మంచి సూక్ష్మజీవులు ఉంటాయి.. వాటిని ప్రోబయోటిక్స్ అంటారు. ఇవి మన కడుపులో ఉండే మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి. మంచి బ్యాక్టీరియా పెరగడం వల్ల మనం తిన్న ఆహారం బాగా జీర్ణమవుతుంది. దీని వల్ల నీరసం తగ్గి.. మనకు ఎక్కువ శక్తి వస్తుంది. అయితే కడుపులో మంట లేదా పుండు ఉన్నవారు మాత్రం పచ్చళ్లను ఎక్కువగా తినకూడదు. అలా తింటే వారి సమస్యలు పెరిగే అవకాశం ఉంది. పచ్చళ్లలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే బరువు తగ్గాలనుకునే వారికి ఇవి బాగా సహాయపడతాయి. బరువు పెరిగే సమస్యతో బాధపడేవారు పచ్చళ్లు తింటే బరువు అదుపులో ఉంటుంది. కానీ ఎప్పుడూ కొద్దిగానే తినాలి. ఎక్కువ తింటే మాత్రం సమస్యలు రావచ్చు. కాబట్టి పచ్చళ్లను తగినంత పరిమాణంలో తీసుకోవడం మంచిది. కండరాల నొప్పులు తగ్గించడంలో కూడా పచ్చళ్లు సహాయపడతాయి. వ్యాయామం చేసిన తర్వాత వచ్చే కండరాల నొప్పిని తగ్గించడానికి ఇవి బాగా పనిచేస్తాయి. ఇది ఆటలు ఆడేవారికి లేదా వ్యాయామం చేసేవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కండరాల నొప్పి తగ్గితే శరీరం బాగా పనిచేస్తుంది..

బిర్సా ముండా జయంతి వేడుకలు నిర్వహించిన బిజెపి నాయకులు....



మార్కాపురం, నంబర్ 15 : శ్రీ చక్ర: మార్కాపురం పట్టణ లోని బిజెపి కార్యాలయంలో భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ముందుగా బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు..ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ బ్రిటిష్ వారి పరిపాలనకు,భూ దోపిడీకి వ్యతిరేకంగా గిరిజన సమాజాన్ని కూడగట్టి పోరాడిన గొప్ప యోధుడు అని తెలిపారు..గిరిజనులు దేవుడిగా పూజించే భగవాన్ బిర్సా ముండా జయంతి రోజున మోదీ ప్రభుత్వం జన జాతీయ గౌరవ దివస్ ప్రకటించడం జరిగిందని తెలిపారు..ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శాసనాల సరోజిని,పట్టణ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు,పట్టణ ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్, రామకృష్ణ,ఉపాధ్యక్షులు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

డెడికేటెడ్ కమిషన్ వేసి-బీసీల సమగ్ర కులగణన జరిపించాలి

మార్కాపురం నవంబర్ 15 శ్రీ చక్ర: మార్కాపురం స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీల జనాభాదామాషా మేరకు చట్టబద్ధ రిజర్వేషన్లు అమలయ్యేలా, రాష్ట్ర ప్రభుత్వం ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సమగ్ర కుల గణన జరిపించాలని,ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం తరుపున మార్కాపురం నియోజక అధ్యక్షులుగా ప్రభుత్ చేస్తున్నాము. ఇదే అంశంపై రాష్ట్ర బిసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు గారు "బీసీ జనగణన- వర్గీకరణలు జరపకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం సామాజిక న్యాయానికి తూట్లు పొడిచి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడమేనంటూ" హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేయడం అందరికీ తెలిసిందే అన్నారు . అందులో భాగంగా హైకోర్టువారు,ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి,పంచాయతీరాజ్-పురపాలక శాఖల ముఖ్య కార్యదర్శులకు, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు నోటీసులు జారీ చేసిందన్నారు. ఆ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్-జస్టిస్ చల్లా గుణరంజన్ లతో కూడిన ధర్మాసనం"పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని, తదుపరి విచారణనుఆరువారాలకువాయిదా"వేసిందన్నారు. తమ తరపు సీనియర్ న్యాయవాది సత్యప్రసాద్"ప్రతిసారి ఎన్నికల సమయం వచ్చేవరకు జనగణనలో బీసీల కుల గణనను చేయకపోవడంతో,వేలాది పదవులను బీసీలు కోల్పోయేలా తీవ్ర అన్యాయం జరుగుతుందని వాదించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల వాగ్దానం మేరకైనా బీసీలకు చట్టసభలలో 33 శాతం, స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలన్నా, ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సరైన ఎంపరికల్ డేటాను సేకరించేలా, సమగ్రంగా బీసీ కులాల జనగణన జరిపించాలన్నారు. అసలు 139 బీసీ కులాలలో ఎవరు-ఎంత శాతం జనాభా ఉన్నారో తెలియకుండా, ఎవరికని-ఎంతెంత రిజర్వేషన్లు అమలు జరుపుతారని వారు ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లకు మరో అడ్డంకిగా ఉన్న 50 శాతం సుప్రీంకోర్టు పరిమితిని అధిగమించేలా పార్లమెంటుచే మరో చట్టం చేయించాల్సి ఉందన్నారు. ఆపై పెంచిన బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగం షెడ్యూల్డ్ తొమ్మిదిలో పెట్టించాలన్నారు. అలాగే బీసీ కులాలలోని అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం దక్కాలంటే విద్యా ఉద్యోగాలలో ఏ విధంగా ఏబిసిడి వర్గీకరణ జరిగిందో, అదేవిధంగా స్థానిక సంస్థల రిజర్వేషన్లను కూడా వర్గీకరించి మాత్రమే అమలు జరపాల్సి ఉందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగియుటకు అటు-ఇటుగా 6 నెలల వ్యవధిలో ఎన్నికలు నిర్వహించుకునే వేసులుబాటు ఉన్నందున,మొత్తం ప్రక్రియను 2026 ఏప్రిల్ కల్లా పూర్తి చేసి, చట్టబద్ధ బీసీ రిజర్వేషన్లు అమలు జరపాలన్నారు.రాష్ట్రంలో ప్రజలు డబుల్ఇంజన్సర్కార్నుఅత్యధికమెజారిటీతోఎన్నుకున్నందున,కేంద్రంతో సంప్రదించి సదరు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయించి,బీసీల జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు అమలు జరిపి సామాజిక న్యాయం అందించాలని విజ్ఞప్తిచేశారు.ఇంకాఈసమావేశంలో వల్లెపు బాలవేంకటయ్య, తమ్మిశెట్టి నాగశ్రీనివాసులు, తెల్ల గొర్ల కాశయ్య,వల్లెపు వెంకట శివ అనిల్ కుమార్, వల్లపు బాల వెంకటస్వామి, బండ్లముడి కాశయ్య, తమ్మిశెట్టి గాలయ్య, తమ్మిశెట్టి సుబ్బయ్య, బండ్లమూడి వెంకటేశ్వర్లు,ముసలయ్య,పలువురు బీసీ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

చంద్ర బింబంలా మెరిసే ఫేస్ మీ సొంతం కావాలా.. చాక్లెట్ ఈ ఫేస్ ప్యాక్ లు ట్రై చేయండి బెస్ట్ రిజల్ట్ మీ సొంతం..

వేసవిలో, ఎండ, దుమ్ము, కాలుష్యం కారణంగా చర్మంపై టాన్ పెరిగిపోతుంది. ముఖం మీద మొటిమలు, నల్లటి మచ్చలు రావడం మొదలవుతుంది. ఇది చర్మం కాంతిని తగ్గిస్తుంది. కనుక ఈ సమస్యలన్నింటినీ వదిలించుకోవడానికి ఇంట్లోనే చాక్లెట్‌తో ఫేస్ మాస్క్ తయారు చేసుకోవచ్చు. కనుక ఈ రోజు ఫేస్ మాస్క్ ను ఎలా తయారు చేయాలి? దాని ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం. చంద్ర బింబంలా మెరిసే ఫేస్ మీ సొంతం కావాలా.. చాక్లెట్ ఈ ఫేస్ ప్యాక్ లు ట్రై చేయండి.. బెస్ట్ రిజల్ట్ మీ సొంతం.. మీరు ఎవరికైనా చాక్లెట్ బహుమతిగా ఇచ్చి ఉంటారు లేదా కొన్నిసార్లు మూడ్ ని మార్చుకోవడానికి చాక్లెట్ ని తింటూ ఉంటారు. పిల్లలు అయినా, పెద్దలు అయినా, అందరికీ చాక్లెట్ అంటే ఇష్టం. అందుకే చాక్లెట్ ని తినే అవకాశం కోసం ఎదురుచూస్తూ ఉంటారు. అయితే చాక్లెట్ చర్మ సమస్యలను నయం చేయడంలో కూడా సహాయపడుతుందని మీకు తెలుసా? చాక్లెట్ తో తయారు చేసిన ఫేస్ ప్యాక్ ని ముఖం మీద అప్లై చేయడం ద్వారా గ్లోయింగ్ స్కిన్ పొందవచ్చు. ఈ ఫేస్ మాస్క్‌లు ముఖంపై పేరుకున్న మురికిని తొలగించి చర్మాన్ని శుభ్రంగా చేస్తుంది. కనుక ఇక నుంచి చాక్లెట్ తినడంతో పాటు, చాక్లెట్ ఫేస్ మాస్క్ ని అప్లై చేసుకునే ప్రయత్నం చేయండి. అయితే చాక్లెట్ చర్మానికి ఎలా మేలు చేస్తుంది. దీనిని ముఖానికి అప్లై చేయడం సురక్షితమేనా వంటి అనేక ప్రశ్నలు మనస్సులో మెదులుతూ ఉంటాయి. కనుక ఈ రోజు చర్మ సంరక్షణలో చాక్లెట్‌ను ఎలా భాగంగా చేసుకోవచ్చో తెలుసుకుందాం. తద్వారా మీ చర్మం మెరుపు చెక్కుచెదరకుండా ఉంటుంది.

చాక్లెట్ చర్మానికి ఎందుకు మేలు చేస్తుంది?

డార్క్ చాక్లెట్‌లో కాటెచిన్‌లు, పాలీఫెనాల్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాల్స్ ఉంటాయి. డార్క్ చాక్లెట్‌లో ఉండే ఫ్లేవనాయిడ్లు కొల్లాజెన్ ఉత్పత్తికి కూడా సహాయపడతాయి. ఇది మీకు ప్రకాశవంతమైన, మచ్చలేని చర్మాన్ని ఇస్తుంది.

ఆ దేశంలో నరకానికి ద్వారం.. అక్కడికి వెళ్తే ప్రాణంతో తిరిగి రారట

చాక్లెట్ డార్క్ చాక్లెట్ ఫేస్ మాస్క్ తో ఈ 5 ఫేస్ మాస్క్ లను తయారు చేసుకోండి.

చాక్లెట్ ,షుగర్ ఫేస్ మాస్క్ తయారు చేయడానికి 2 డార్క్ చాక్లెట్లు, 4-5 చెంచాల పాలు, 3 చెంచాల బ్రౌన్ షుగర్ మరియు 1 చెంచా ఉప్పు అవసరం. ముందుగా చాక్లెట్ కరిగించి దానిలో ఉప్పు , చక్కెర కలపండి. చల్లారిన తర్వాత ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి 20 నిమిషాలు ఉంచి.. ఆపై చల్లటి నీటితో ముఖం కడుక్కోవాలి. ఈ మాస్క్ మీ చర్మాన్ని మృదువుగా , కాంతి వంతంగా మార్చడంలో సహాయపడుతుంది.

చాక్లెట్ , అరటిపండు ఫేస్ మాస్క్

చాక్లెట్ .. అరటిపండు ఫేస్ మాస్క్ తయారు చేయడానికి 2 టీస్పూన్ల కోకో పౌడర్, 1 టీస్పూన్ తేనె, అర కప్పు గుజ్జు చేసిన అరటిపండు, 1 టీస్పూన్ పెరుగు అవసరం. ఈ వస్తువులన్నింటినీ కలిపి పేస్ట్ లా చేసి ముఖం , మెడపై అప్లై చేసి, గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఈ మాస్క్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కనుక ఇది మీ చర్మాన్ని తేమగా ఉంచడంలో సహాయపడుతుంది.

చాక్లెట్, ఓట్ మీల్ తో మచ్చలేని చర్మాన్ని పొందండి

ఈ ఫేస్ మాస్క్ తయారు చేయడానికి అర కప్పు కోకో పౌడర్, 3 చెంచాల ఓట్ మీల్, 1 చెంచా క్రీమ్, తేనె కలపండి. తర్వాత ముఖం, మెడపై 20 నిమిషాలు అప్లై చేసి గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. మీరు ఈ ఫేస్ మాస్క్‌ను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు.

చాక్లెట్, శనగపిండి మాస్క్ మీ చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది.

ఈ మాస్క్ తయారు చేయడానికి మీకు 2 చెంచాల శనగపిండి, 1 చెంచా పెరుగు, అర కప్పు కోకో పౌడర్, సగం నిమ్మకాయ అవసరం. ఈ వస్తువులన్నింటినీ కలిపి ఈ ఫేస్ మాస్క్‌ను ముఖంపై 30 నిమిషాలు అప్లై చేసి, ఆరిన తర్వాత ముఖం కడుక్కోవాలి. మీరు దీన్ని వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. నిమ్మకాయలో విటమిన్ సి ఉంటుంది. ఇది ముఖం మీద నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది.

చాక్లెట్ , పసుపు ఫేస్ మాస్క్ తో మెరిసే చర్మాన్ని పొందండి

ఈ మాస్క్ తయారు చేయడానికి 2 టీస్పూన్ల కోకో పౌడర్, 1 టీస్పూన్ పసుపు పొడి , 2 టీస్పూన్ల పాలు కలిపి ముఖం మీద 20 నిమిషాలు అప్లై చేయండి. ఇది మీకు మచ్చలేని, ప్రకాశవంతమైన చర్మాన్ని ఇస్తుంది.

తేనెలో జీడిపప్పు నానబెట్టి ఎప్పుడైనా తిన్నారా? మీ గుండెకు వేయి ఏనుగుల బలం..

ఆరోగ్యానికి మేలు చేసే డ్రైఫ్రూట్స్‌లలో జీడిపప్పు ముఖ్యమైనది. అయితే కొందరు కొలెస్ట్రాల్ పెరుగుతుందని భయపడి వీటిని తినేందుకు విముఖత చూపుతున్నారు. వీటిల్లో ఉండే పాలీఅన్‌శాచ్యురేటెడ్, మోనోఅన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, ఒంట్లో ట్రైగ్లిజరైడ్స్ పెరగకుండా, ఇతర దుష్ఫలితాలు తలెత్తకుండా కాపడుతాయని.. జీడిపప్పు అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. అయితే కొందరు కొలెస్ట్రాల్ పెరుగుతుందని భయపడి వీటిని తినేందుకు విముఖత చూపుతున్నారు. నిజానికి, జీడిపప్పు గుండెకు చేసే మేలు మరే ఇతర డ్రైఫ్రూట్స్ కూడా చేయవని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. వీటిల్లో ఉండే పాలీఅన్‌శాచ్యురేటెడ్, మోనోఅన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, ఒంట్లో ట్రైగ్లిజరైడ్స్ పెరగకుండా, ఇతర దుష్ఫలితాలు తలెత్తకుండా కాపడుతాయని చెబుతున్నారు. దీంతో గుండె జబ్బులు రాకుండానూ నిరోధించవచ్చు. వీటిల్లో ఎక్కువగా ఉండే మెగ్నీషియం కూడా గుండెకు ఎంతో మేలు చేస్తుంది. అయితే మనలో చాలా మందికి జీడిపప్పును వేయించుకుని.. దానిపై లైట్‌గా చాట్ మసాలా చల్లి కాస్త ఉప్పగా, కారంగా వీటిని తినడం అలవాటు. అలాగే కొందరికి పంచదారతో లేదంటే బెల్లంతో పాకం పట్టి అందులో కలిపి వీటిని తింటుంటారు. అయితే.. మీకు తెలుసా? తేనెలో జీడిపప్పు నానబెట్టి తినడం వల్ల ఆరోగ్యానికి బోలెడన్ని లాభాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు ముఖ్యంగా ప్రతి సీజన్లో వచ్చే వ్యాధుల నుంచి ఆరోగ్యాన్ని కాపడటంలో జీడిలోని సుగుణాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని చెబుతున్నారు. తేనెలో జీడిపప్పు నానబెట్టి తీసుకోవడం వల్ల వీటిలోని కాల్షియం, సోడియం, విటమిన్ సి, విటమిన్ బి, విటమిన్ కె, మెగ్నీషియం, పొటాషియం, జింక్, ఐరన్, ప్రోటీన్స్, యాంటీఆక్సిడెంట్స్ వంటివి సమృద్ధిగా శరీరానికి అందుతాయి. ఇక తేనె గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. బరువు తగ్గడం నుంచి డిప్రెషన్ ఆపడం వరకు ఎన్నో రకాలుగా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి ప్రసాధించిన సహజ తేనెలో జీడిపప్పు నానబెట్టి తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పుల నుంచి చక్కని ఉపశమనం లభిస్తుంది.

దంచి కొడుతున్న వానలు.. ఈదురు గాలులతో వడగండ్లు! ఆరెంజ్ అలర్ట్ జారీ

అలాగే కంటి సంబంధిత సమస్యలు కూడా దరిచేరవు. రక్తహీనత సమస్యతో బాధపడుతున్న వారికి ఇది మంచి ఎంపిక. మెదడు కూడా చురుగ్గా పనిచేస్తుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గించి గుండె ఆరోగ్యంగా పనిచేసేలా చేస్తుంది. అయితే తేనెలో నానబెట్టిన జీడిపప్పు మితంగా తింటేనే అది అమృతంలా పనిచేస్తుంది. ఎందుకంటే ఇందులో అధిక కేలరీలు ఉంటాయి. రుచిగా ఉందికదాని అపరిమితంగా తీసుకుంటే మొదటికే మోసం వస్తుంది. కాబట్టి రోజుకు ఒక స్పూన్ చొప్పున తీసుకుంటే మంచి ఫలితాలు పొందొచ్చు.

ఈ జ్యూస్ తో కడుపు నిండుగా.. బరువు తగ్గడం గ్యారెంటీ..!

నిమ్మకాయలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి మన శరీరంలో జీవక్రియను పెంచి కొవ్వును కరిగించడానికి సహాయపడతాయి. ఉదయం ఖాళీ కడుపుతో నిమ్మరసం తాగితే శరీరం తేలికగా చురుకుగా ఉంటుంది. అంతేకాకుండా శరీరానికి నీరు కూ కీరదోస ఆకులు, పుదీనా ఆకులు, నిమ్మరసం కలిపి తాగితే వేసవి వేడిని తగ్గించడంతో పాటు శరీరం నిండుగా నీటితో ఉంటుంది. ఈ డ్రింక్స్ చల్లగా ఉండి మనకు శక్తినిస్తాయి. బరువు తగ్గడానికి కూడా సహాయపడతాయి, శరీరం వేడిని తగ్గిస్తాయి. యాపిల్ సైడర్ వెనిగర్ ను నీటిలో కలిపి రోజుకు ఒకసారి తాగడం వల్ల రక్తంలోని చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. ఇది ఆకలిని తగ్గిస్తుంది. దీనివల్ల మనం ఎక్కువ ఆహారం తీసుకోకుండా ఉంటాము. కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది. బరువు తగ్గడం సులభం అవుతుంది. గ్రీన్ టీలో కెటాచిన్స్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి ఆరోగ్యాన్ని కాపాడుతాయి. వేసవిలో ఉదయం, సాయంత్రం గ్రీన్ టీ తాగడం బరువు తగ్గడానికి చాలా మంచిది. ఇది మన శరీరానికి శక్తిని కూడా ఇస్తుంది చియా గింజల్లో ఎక్కువ ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. వీటిని నీటిలో నిమ్మరసం కలిపి తీసుకుంటే జీవక్రియ వేగంగా జరుగుతుంది. కొవ్వు కరిగి శరీరం తేలికగా అవుతుంది. అంతేకాకుండా పేగులు కూడా సరిగ్గా పని చేస్తాయి. పుచ్చకాయలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి, నీరు ఎక్కువగా ఉంటుంది. దీని జ్యూస్ తాగితే మన శరీరం నిండుగా నీటితో ఉంటుంది. కడుపు నిండినట్లు అనిపిస్తుంది. దీనివల్ల మనం తక్కువ ఆహారం తింటాము. బరువు తగ్గడం సులభం అవుతుంది. అలోవెరా జ్యూస్ మన శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి బరువును అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. ఈ జ్యూస్ చర్మానికి కూడా చాలా మంచిది. కొబ్బరి నీళ్లలో కేలరీలు

తక్కువగా ఉంటాయి, ఎలక్ట్రోలైట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇది మన శరీరాన్ని నిండుగా నీటితో ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది ఆకలిని నియంత్రించడానికి సహాయపడుతుంది. వేసవిలో దీన్ని తాగితే శరీరం చల్లగా, ఆరోగ్యంగా ఉంటుంది. వేసవి కాలంలో ఈ సహజ డ్రింక్ లు తాగడం అలవాటు చేసుకుంటే మన శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. బరువు తగ్గడానికి ప్రయత్నించే వారికి కూడా ఈ డ్రింక్ లు చాలా ఉపయోగకరంగా ఉంటాయి.

ముఖేష్ అంబానీ, ఆదానీల అదృష్టాన్ని మార్చిన కాల్పుల విరమణ



మరోవైపు గౌతమ్ అదానీ నికర విలువ కూడా బాగా పెరిగింది. ప్రత్యేకత ఏమిటంటే, ఐదు పని దినాలలో అదానీ నికర విలువ అంబానీ కంటే ఎక్కువ పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, గౌతమ్ అదానీ నికర విలువ.. భారతదేశం-పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ తర్వాత, ఆసియాలోని ఇద్దరు ధనవంతులైన వ్యాపారవేత్తలు ముఖేష్ అంబానీ, గౌతమ్ అదానీల అదృష్టం మారిపోయినట్లు కనిపిస్తోంది. ప్రత్యేకత ఏమిటంటే ముఖేష్ అంబానీ రూ.100 బిలియన్లు లేదా అంతకంటే ఎక్కువ సంపద కలిగిన బిలియనీర్ల గుంపులో చేరారు. మరోవైపు ప్రపంచంలోని టాప్ 20 ధనవంతుల జాబితాలో గౌతమ్ అదానీ చోటు దక్కించుకున్నారు. బ్లూమ్‌బెర్గ్ డేటాను పరిశీలిస్తే, ఆసియాలోని అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ నికర విలువ 5 రోజుల్లో 6 బిలియన్ డాలర్లు పెరిగింది. ఆసియాలో రెండవ అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త గౌతమ్ అదానీ నికర విలువ 9.2 బిలియన్లు పెరిగింది. ఇప్పుడు ఇద్దరు బిలియనీర్ల నికర విలువ ఎంత ఉందో తెలుసుకుందాం.

ముఖేష్ అంబానీ సంపద ఎంత పెరిగింది?

గత ఐదు పని దినాలలో ఆయన నికర విలువలో విపరీతమైన పెరుగుదల కనిపించింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం.. ముఖేష్ అంబానీ మొత్తం నికర విలువ మే 9న %వి%99 బిలియన్లు కాగా, మే 16న అది %వి%105 బిలియన్లకు పెరిగింది. అంటే 5 పని దినాలలో ముఖేష్ అంబానీ నికర విలువ 6 బిలియన్లకు పైగా అంటే రూ.51 వేల కోట్లకు పైగా పెరిగింది. ముఖేష్ అంబానీ 100 బిలియన్ డాలర్ల నికర విలువ కలిగిన ఎలైట్ గ్రూపులో చేరారు. కాల్పుల విరమణ తర్వాత, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లలో మంచి పెరుగుదల కనిపించింది. ఆ తర్వాత అతని నికర విలువలో పెరుగుదల ఉంది.

అదానీ నికర విలువ కూడా పెరిగింది:

మరోవైపు గౌతమ్ అదానీ నికర విలువ కూడా బాగా పెరిగింది. ప్రత్యేకత ఏమిటంటే, ఐదు పని దినాలలో అదానీ నికర విలువ అంబానీ కంటే ఎక్కువ పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, గౌతమ్ అదానీ నికర విలువ మే 9న %వి%74.4 బిలియన్లు కాగా, మే 16న అది 83.6 బిలియన్లకు పెరిగింది. అంటే గౌతమ్ అదానీ నికర విలువ 9.2 బిలియన్లు అంటే దాదాపు రూ.79 వేల కోట్లు పెరిగింది. అతను ప్రపంచంలోని టాప్ 20 బిలియనీర్ల జాబితాలో కూడా చేరాడు. అతను ఇదే వేగంతో కదులుతూ ఉంటే, అతను 100 బిలియన్లకు దగ్గరగా చేరుకోవచ్చు.

పెరిగిన బంగారం ధరలు.. తగ్గుతోన్న వెండి.. నేటి ధరలు ఎలా ఉన్నాయంటే..

భారతీయులు పసిడి ప్రియులు. బంగారం, వెండి వంటి లోహాలను కొనుగోలు చేయడనికి ఎక్కువగా ఇష్టపడతారు. బంగారం నగలు అలంకారానికి, స్టేటస్ సిబంల్ గా మాత్రమే కాదు కరోనా తర్వాత పసిడి, వెండిని మంచి పెట్టుబడిగా కూడా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో పసిడికి వెండి భారీ డిమాండ్ నెలకొంది. అయితే అంతర్జాతీయ మార్కెట్ పరిస్తితులను బట్టి దేశీయంగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు చోటు చేసుకుంటాయి. ఈ రోజు (మే 17వ తేదీ) శనివారం బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. ✓సిడి ప్రియులకు ఊరటనిచ్చేలా గత కొంతకాలం నుంచి బంగారం ధరలు తగ్గతూ వచ్చాయి. నెల క్రితం లక్ష రూపాయల దగ్గర ట్రేడ్ అయిన స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర ఏకంగా 95 వేలకు పడిపోయింది. 22 క్యారెట్ల బంగారం 87 దిగువన ట్రేడ్ అవుతోంది. దీంతో శుభకార్యాలకు బంగారం కొనాలనుకున్న వారు షాపులకు ఎగబడ్డారు. మరికొంతమంది మాత్రం బంగారం ఇంకా కొంచెం తగ్గితే తీసుకుందామని అనుకున్నారు. అయితే, ఇప్పుడు బంగారం కొనాలనుకునే వారికి నిజంగా ఇది షాకింగ్ విషయమే.. బంగారం ధరలు పెరిగాయి. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాల్లో శనివారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం..

తెలుగు రాష్ట్రాల్లో నేటి ధరలు ఎలా ఉన్నాయంటే

హైదరాబాద్ నగరంలో పసిడి ధర శుక్రవారం 10 గ్రాముల మేలిమి 24 క్యారెట్ల బంగారం ధర రూ. 95,130 ఉంది. ఈ రోజు 10 రూపాయలు పెరిగి 95140 లకు చేరుకుంది. మరోవైపు శుక్రవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 87,200 లు ఉండగా.. 10 రూపాయల మేర పెరిగి 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87210లకు చేరుకుంది. ఇవే ధరలు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన పొద్దుటూరు, రాజమండ్రి, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, నిజామాబాద్ సహా ప్రధాన నగరాల్లో కొనసాగుతున్నాయి.

దేశంలో ప్రధాన నగరాల్లో నేటి ధరలు ఎలా ఉన్నాయంటే..

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధర నిన్నటి కంటే స్వల్పంగా పెరుగుదల నమోదు చేసుకున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 87360గా ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 95290కు చేరుకుంది. ఇక చెన్నై, ముంబై, కోల్‌కతా, బెంగళూరు, కేరళ వంటి ప్రధాన నగరాల్లో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 87,210లు ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.95,140లకు చేరుకుంది.

కృష్ణుడు ప్రతిష్టించిన లింగం.. షుగర్ వ్యాధిని నయం చేసే ఆలయం..

నేటి వెండి ధరలు

బంగారం తర్వాత అధికంగా కొనుగోలు చేసే లోహం వెండి .. దీని ధరలు గత కొంత కాలంగా మెల్లగా దిగుతూ వస్తున్నాయి. ఈ రోజు కూడా కేజీకి రూ. 100 లు తగ్గి వెండి ధర రూ. 1,07,900లకు చేరుకుంది. పెరిగిన బంగారం ధరలు.. తగ్గుతోన్న వెండి.. నేటి ధరలు ఎలా ఉన్నాయంటే..

ఏసీ కంప్రెసర్‌ను ఎక్కడ ఏర్పాటు చేయాలి? చాలా మందికి తెలియని విషయాలు ఇవే!

వంటి కంపెనీల అధికారిక వెబ్‌సైట్‌లో ఏసీని ఇన్‌స్టాల్ చేసేటప్పుడు ప్రత్యక్ష సూర్యకాంతి లేని ప్రదేశంలో అవుట్‌డోర్ యూనిట్‌ను ఇన్‌స్టాల్ చేయాలని చెబుతోంది. అలాగే కంప్రెసర్ నుండి బయటకు వచ్చే వేడి గాలిని ఏదో ఒకదాని ద్వారా నిరోధించబడిన ప్రదేశంలో.. మార్కెట్‌కి వెళ్లి ఏసీ కొనడం పెద్ద విషయం కాదు. కానీ మీ ఎయిర్ కండిషనర్ అవుట్‌డోర్ యూనిట్ ఎక్కడ ఇన్‌స్టాల్ చేయబడిందనే దానిపై పనితీరు ఆధారపడి ఉంటుందని టెక్ నిపుణులు చెబుతున్నారు. గదిని చల్లబరచడం కంప్రెసర్ చేతుల్లో ఉంటుంది. అందుకే మీరు కొత్త ఏసీని ఇన్‌స్టాల్ చేసినప్పుడల్లా లేదా ఇంటిని మార్చిన తర్వాత దాన్ని తిరిగి ఇన్‌స్టాల్ చేసినప్పుడల్లా కంప్రెసర్‌ను ఉంచే స్థలం సరిగ్గా ఉండాలని గుర్తుంచుకోండి. ఏసీ కంప్రెసర్‌ను సరైన స్థానంలో ఉంచనట్లయితే అది చాలా నష్టాలను కలిగిస్తుంది. ఏసీ కంప్రెసర్‌ను తప్పుడు స్థానంలో ఇన్‌స్టాల్ చేయడం వల్ల కలిగే మొదటి ప్రతికూలత ఏమిటంటే కూలింగ్ సామర్థ్యం తగ్గవచ్చు. దీని అర్థం ఏసీ గదిని చల్లబరచడానికి ఎక్కువ సమయం పడుతుంది. దీనివల్ల విద్యుత్ వినియోగం పెరుగుతుంది. వినియోగం పెరగడం వల్ల విద్యుత్ బిల్లు కూడా పెరగవచ్చు. ఇది మాత్రమే కాదు, ఏసీని తప్పు స్థానంలో ఉంచినట్లయితే ఉష్ణోగ్రత 50 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంటే కంప్రెసర్ వేడెక్కే సమస్య ఉండవచ్చు.

ఏసీ కంప్రెసర్‌ను ఎక్కడ ఉంచాలి?

వంటి కంపెనీల అధికారిక వెబ్‌సైట్‌లో ఏసీని ఇన్‌స్టాల్ చేసేటప్పుడు ప్రత్యక్ష సూర్యకాంతి లేని ప్రదేశంలో అవుట్‌డోర్ యూనిట్‌ను ఇన్‌స్టాల్ చేయాలని చెబుతోంది. అలాగే కంప్రెసర్ నుండి బయటకు వచ్చే వేడి గాలిని ఏదో ఒకదాని ద్వారా నిరోధించబడిన ప్రదేశంలో ఏసీ కంప్రెసర్‌ను అమర్చకూడదు. మీరు మీ ఇంట్లో స్ప్లిట్ ఏసీని ఇన్‌స్టాల్ చేసుకున్నప్పుడు ఇండోర్ యూనిట్ బయటి భాగం ఏ వైపు నుండి బయటకు వస్తుందో గమనించండి. ప్రత్యక్ష సూర్యకాంతి ఉన్న ప్రదేశంలో అవుట్‌డోర్ యూనిట్‌ను ఏర్పాటు చేయకూడదు. మీ ఒక ప్రదేశంలో అమర్చబడినప్పటికీ సూర్యకాంతి నేరుగా ఏసీ కంప్రెసర్‌పై పడకుండా నీడను ఏర్పాటు చేసుకోండి.

డోనాల్డ్ ట్రంప్ సర్కార్ మరో సంచలన నిర్ణయం.. సామాన్య భారతీయుల జేబుకు చిల్లు!

మీరు అమెరికాలో నివసిస్తూ భారతదేశంలోని మీ కుటుంబానికి డబ్బు పంపుతుంటే, ఈ వార్త మిమ్మల్ని దిగ్భ్రాంతికి గురిచేయవచ్చు! లకు అమెరికా మరో బిగ్ షాక్ ఇవ్వబోతుంది. అమెరికా పార్లమెంటులో కొత్త బిల్లు ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతోంది డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం. రిపబ్లిక్ పార్టీ కొత్తగా ఒక పన్ను చట్టాన్ని తీసుకురావాలని చూస్తోంది. మీరు అమెరికాలో నివసిస్తూ భారతదేశంలోని మీ కుటుంబానికి డబ్బు పంపుతుంటే, ఈ వార్త మిమ్మల్ని దిగ్భ్రాంతికి గురిచేయవచ్చు! లకు అమెరికా మరో బిగ్ షాక్ ఇవ్వబోతుంది. అమెరికా పార్లమెంటులో కొత్త బిల్లు ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతోంది డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం. రిపబ్లిక్ పార్టీ కొత్తగా ఒక పన్ను చట్టాన్ని తీసుకురావాలని చూస్తోంది. ఇదే జరిగితే అమెరికాలోని లక్షలాది మంది భారతీయులకు పెద్ద ఎదురుదెబ్బ. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ది వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్' పేరుతో కొత్త పన్ను చట్టాన్ని తీసుకురావాలని భావిస్తున్నారు. అమెరికాలో ఉన్న విదేశీయులు, ముఖ్యంగా భారతీయులు పంపే నగదు బదిలీలపై 5 శాతం పన్ను విధించాలని ఆయన సూచించారు. ఈ కొత్త రెమిటెన్స్ పన్ను ప్రతిపాదన ప్రస్తుతం అమెరికా ప్రతినిధుల సభలో బిల్లుగా ప్రవేశపెడతారు. ఇది అమల్లోకి వస్తే, అమెరికాలో పనిచేస్తున్న 1బీ వీసాదారులు, గ్రీన్ కార్డు కలిగినవారు, %చీ=×%లు తాము పంపే డబ్బుపై 5 శాతం అదనపు భారం మోపాల్సి వస్తుంది. రియల్ ఎస్టేట్, విద్య, వైద్య ఖర్చుల కోసం తమ దేశానికి డబ్బు పంపే లపై భారీగా భారం పడనుంది. అమెరికాలో ఉన్న భారతీయులు.. స్వదేశంలో ఉన్న తమ వారికి 11వందల 60 డాలర్లు అనగా దాదాపు రూ.లక్ష పంపిస్తే, అందులో ఐదు శాతం.. రూ.5వేలను పన్నుగా చెల్లించాలి. హెచ్-1బీ, ఎఫ్-1 లేదా జే-1 వీసాదారులు, గ్రీన్ కార్డుదారులు, తగిన గుర్తింపు పత్రాలు లేనివారు నగదు బదిలీలు చేసినప్పుడు ఈ పన్ను చెల్లించాల్సిందే..! అమెరికా పార్లమెంటులో సమర్పించబోయే ఈ కొత్త బిల్లు 389 పేజీల పొడవు ఉంది. పేజీ నంబర్ 327లో ఒక లైన్ రాసి ఉంది. అమెరికా పౌరుడు కాకపోతే, వెలుపలకు పంపిన డబ్బుపై 5 శాతం పన్ను విధించడం జరుగుతుంది. ప్రపంచ బ్యాంకు తాజా నివేదిక ప్రకారం, రెమిటెన్స్ రూపంలో అత్యధికంగా ఆదాయం పొందే దేశంగా భారత్ 2008 నుంచి మొదటిస్థానంలో కొనసాగుతోంది. ప్రస్తుత ఏడాది ప్రపంచ మొత్తం రెమిటెన్స్‌లలో 14 శాతం భారత్‌కు వచ్చిందని అంచనా. అమెరికా ప్రభుత్వ నిర్ణయం, లక్షలాది మంది భారతీయ ప్రవాసులకు ఆర్థికంగా కొత్త భారంగా మారే అవకాశముంది. పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. అమెరికాలో దాదాపు 45 లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది లేదా 1 వీసాపై, గ్రీన్ కార్డ్ హోల్డర్లు ఉన్నారు. ఈ వ్యక్తులు ప్రతి నెలా ఇంటికి డబ్బు పంపుతారు. కొన్నిసార్లు వారి తల్లిదండ్రుల మందుల కోసం, కొన్నిసార్లు వారి సోదరి, సోదరుల చదువు కోసం, కొన్నిసార్లు ఎవరికైనా వివాహానికి సహాయం చేయడానికి.. ఇలా పంపించే వాటన్నింటిపై ట్రంప్ ప్రభుత్వం పన్ను విధించబోతోంది. 2023-24 సంవత్సరంలో, భారతదేశం అమెరికా నుండి 32 బిలియన్ డాలర్ల రెమిటెన్స్‌ను అందుకుంది. దీనిపై మనం 5% పన్ను విధిస్తే, భారతీయులు ఏటా దాదాపు 1.6 బిలియన్ డాలర్ల అదనపు భారాన్ని మోయవలసి ఉంటుంది. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే, మీరు రూ. 5,000 లేదా రూ. 5 లక్షలు పంపినా, ప్రతి బదిలీపై ఈ పన్ను విధించడం జరుగుతుంది. మే 26 నాటికి అమెరికా ప్రతినిధుల సభలో బిల్లు ఆమోదం పొందేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. జూలై 4 (అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం) నాటికి దీనిని చట్టంగా మార్చడానికి ప్రయత్నాలు జరుగుతాయి. అంటే, అది ఆమోదం పొందితే, జూలై నుండే డబ్బు పంపడంపై 5% పన్ను ప్రారంభమవుతుంది.

నమ్మలేని ఫీచర్స్‌తో రెండు బైక్స్ రిలీజ్ చేసిన టీవీఎస్.. వారే అసలు టార్గెట్..!

భారతదేశంలో ప్రజలు ఇటీవల కాలంలో మోటర్ బైక్స్ అధికంగా వినియోగిస్తున్నారు. ముఖ్యంగా తగ్గుతున్న ప్రజారవాణా సౌకర్యాల కారణంగా ప్రతి ఇంటికి ఓ బైక్ గానీ, స్కూటర్ గానీ ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. దేశంలో గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్కువ మైలేజ్ ఇచ్చే బైక్స్ కొనుగోలు ఆసక్తి చూపుతారు. ఈ తరహా బైక్స్‌ను టీవీఎస్ కంపెనీ లాంచ్ చేస్తూ ఉంటుంది.తాజాగా టీవీఎస్ ఎంట్రీ లెవల్ కమ్యూటర్ బైక్‌అయిన టీవీఎస్ స్పోర్ట్ బైక్ అప్‌డేట్ వెర్షన్ అయిన ఈఎస్ ప్లస్ వేరియంట్‌ను లాంచ్ చేసింది. టీవీఎస్ కంపెనీ ఎంట్రీ-లెవల్ కమ్యూటర్ బైక్ అయిన స్పోర్ట్ కు కొత్త అప్డేట్ ఇచ్చి 2025 స్పోర్ట్ ఈఎస్ ప్లస్ వేరియంట్‌ను విడుదల చేసింది. ఈ కొత్త మోడల్ ధర రూ.59,881 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. ఈ బైక్ డిజైన్ గురించి చెప్పాలంటే మోడల్ పెద్దగా మారలేదు. అయితే ఈఎస్ ప్లస్ అపేడేట్ వెర్షన్ స్పోర్టియర్ గ్రాఫిక్స్‌తో పాటు కొత్త రంగు ఎంపికలతో ఆకట్టుకుంటుంది. గ్రే రెడ్, బ్లాక్ నియాన్ రంగులతో లాంచ్ చేసింది. "స్పోర్ట్" బ్రాండింగ్ వెనుక వైపు ప్యానెల్‌లో బోల్డ్ ఫాంట్లో స్పష్టంగా ఆకట్టుకుంటుంది. టీవీఎస్ స్పోర్ట్ ఇంజిన్‌ను 110 సీసీతోనే లాంచ్ చేసింది. అంటే 2025 స్పోర్ట్ ఈఎస్ ప్లస్ బైక్‌కు శక్తినివ్వడానికి సుపరిచితమైన 109.7 సీసీ ఎయిర్-కూల్డ్ ఇంజిన్‌తో లాంచ్ చేశారు. అందువల్ల ఈ బైక్ 8 హెచ్‌పీ పవర్ అవుట్ పుట్‌తో పాటు 8.7 ఎన్ఎం పీక్ టార్క్ న్ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ఓబీడీ-2బీ కంప్లైంట్, తాజా ఉద్గార ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది. ఈ బైక్ ఫోర్ స్పీడ్ గేర్‌బాక్స్‌తో అనుసంధానం చేసి వస్తుంది. ఈ బైక్‌పై గంటకు 90 కిలోమీటర్ల గరిష్ట వేగంతో దూసుకుపోవచ్చు. టీవీఎస్ స్పోర్ట్ ఈఎస్ ప్లస్ బైక్ సస్పెన్షన్ విధులను నిర్వహించేందుకు ముందు భాగంలో టెలిస్కోపిక్ ఫోర్కులు, వెనుక భాగంలో ట్విన్ షాక్ అబ్జార్బర్లను అందిస్తుంది. ఈ బైక్ ట్యూబ్స్ టైర్లతో కూడిన 5-స్పోక్ అల్లాయ్ వీల్‌పై నడుస్తుంది. బ్రేకింగ్ విధుల కోసం ముందు, వెనుక డ్రమ్ బ్రేక్‌లను ఇచ్చారు. స్పోర్ట్ శ్రేణిలో ఇప్పుడు మూడు వేరియంట్లు ఉన్నాయి: సెల్ఫ్ స్టార్ట్ ఈఎస్, సెల్ఫ్ స్టార్ట్ ఎస్ ప్లస్, సెల్ఫ్ స్టార్ట్ ఈఎల్ఎస్. ఈ బైక్స్ ధరలు రూ. 59,881 నుంచి రూ. 71,785 వరకు ఉన్నాయి.

శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేలా ఆయుధ శక్తి బలోపేతం.. డిఫెన్స్ బడ్జెట్ రూ.50 వేల కోట్లు!

ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ బడ్జెట్లో సాంకేతిక పరిజ్ఞానం, మందుగుండు సామగ్రి కొనుగోలు, కొత్త ఆయుధాల ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ఈ దిశగా సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా పెంచే బడ్జెట్‌ను పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి.. ఒక చెంపమీద కొడితే రెండు చెంపలు వాయించే కాలమిది. అందుకే మన చుట్టూ శత్రువులు పెరుగుతున్న నేపథ్యంలో దేనికైనా రెడీ అనేలా రక్షణ రంగాన్ని మరింత స్ట్రాంగ్ చేస్తోంది కేంద్రం. ఎలాంటి ఉపద్రవం ఎదురైనా.. శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేలా ఆయుధ శక్తిని బలోపేతం చేస్తోంది. ఇందులో భాగంగా డిఫెన్స్ బడ్జెట్?ను మరో రూ.50 వేల కోట్లను పెంచేందుకు కసరత్తు చేస్తోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ బడ్జెట్లో సాంకేతిక పరిజ్ఞానం, మందుగుండు సామగ్రి కొనుగోలు, కొత్త ఆయుధాల ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ఈ దిశగా సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా పెంచే బడ్జెట్‌ను పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి. దాంతో డిఫెన్స్‌కు కేటాయించిన నిధులు రూ.7 లక్షల కోట్లు దాటుతాయి. ఈ 7 లక్షల కోట్ల బడ్జెట్ మొత్తాన్ని రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ఆయుధాల కొనుగోళు , ఇతర అవసరమైన వస్తువుల కొనుగోలుకు వాడనున్నారు 2014లో నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రక్షణ శాఖపై ఎక్కువగా శ్రద్ధ చూపుతున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే ఏకంగా రూ. 2.29 లక్షల కోట్లను కేటాయించారు. 2025. 2026 సంవత్సరానికి కేంద్రం రక్షణ శాఖకు రికార్డు స్థాయిలో 6.81 లక్షల కోట్లను కేటాయించింది. గత సంవత్సరం కంటే ఇది చాలా ఎక్కువ. 2024..2025 సంవత్సరానికి కేంద్రం 6.22 కోట్లను కేటాయించింది. 2025..2026 సంవత్సరానికి ఆ నిధుల్ని 9.2 శాతం పెంచేసింది. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, గత 10 సంవత్సరాలలో రక్షణ బడ్జెట్ దాదాపు మూడు రెట్లు పెరిగింది

ఈ 7 సీటర్స్ కారు ప్రియులకు గుడ్‌న్యూస్.. లక్ష రపాయల వరకు తగ్గింపు..!



రెనాల్ట్ కిగర్ పై రూ.లక్ష వరకు తగ్గింపు ఆఫర్ కూడా ఉంది. ఈ కాంపాక్ట్ 2024 మోడల్‌లో ట్రైబర్ లాంటి ఆఫర్ ఉంది. కాగా కంపెనీ 2025 మోడల్‌పై రూ. 50,000 వరకు తగ్గింపును ఇస్తోంది. ఈ కారులో.. భారతదేశంలోని 7-సీట్ల కార్ల విభాగంలో మారుతి ఎర్టిగా, కియా కారెన్స్ ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఈ విభాగంలో ప్రీమియం కార్లు అప్‌గ్రేడ్ చేయబడిన మారుతి 6, కియా కారెన్స్ క్లావిస్. అతి తక్కువ ధర ఆధారంగా ఈ రెండు కార్లకు సవాలు విసరిన 7 సీట్ల కారు ఇప్పుడు లక్ష రూపాయలు తగ్గింది. దేశంలోనే అత్యంత చౌకైన 7 సీట్ల కారు రెనాల్ట్ ట్రైబర్. దీనిపై మే నెలలో రూ. లక్ష వరకు తగ్గింపు లభిస్తుంది. దీనితో పాటు, రెనాల్ట్ కిగర్, రెనాల్ట్ క్విడ్‌పై కూడా భారీ డిస్కౌంట్లు అందించబడుతున్నాయి.

రెనాల్ట్ ట్రైబర్ పై డిస్కౌంట్:

రెనాల్ట్ నుండి వచ్చిన ఈ సబ్-4 మీటర్ల 7-సీటర్ కారు 2024 తయారీ మోడల్‌పై కంపెనీ రూ. 1 లక్ష వరకు తగ్గింపును అందిస్తోంది. ఇందులో రూ.50,000 నగదు తగ్గింపు, రూ. 40,000 ఎక్స్ఛేంజ్ బోనస్ ఉన్నాయి. ఇది కాకుండా 2025 లో తయారు చేసిన మోడల్‌పై కంపెనీ రూ. 50,000 నగదు తగ్గింపును ఇస్తోంది. ఈ కారు ధర రూ. 6.15 లక్షల నుండి ప్రారంభమై రూ. 8.98 లక్షల వరకు ఉంటుంది. ఈ ధర ఎక్స్-షోరూమ్ ధర. రెనాల్ట్ ట్రైబర్ 1.0 లీటర్ పెట్రోల్ ఇంజన్‌ను పొందుతుంది. ఇది 72 శక్తిని ఉత్పత్తి చేస్తుంది.

రెనాల్ట్ క్విడ్, రెనాల్ట్ కిగర్ పై ఆఫర్లు:

మే నెలలో కంపెనీ అతి చిన్న, చౌకైన కారు రెనాల్ట్ క్విడ్ కూడా లక్ష రూపాయల వరకు తగ్గింపును పొందవచ్చు. ఇది 2024 తయారీ మోడల్‌లో కూడా అందుబాటులో ఉంది. మరోవైపు, మీరు 2025లో తయారైన కారును కొనుగోలు చేస్తే, మీకు రూ.25,000 తగ్గింపు లభిస్తుంది. ఇందులో నగదు తగ్గింపు, ఎక్స్ఛేంజ్ బోనస్, ఇతర పథకాల కింద తగ్గింపులు ఉన్నాయి. ఈ కారు ధర రూ.4.70 లక్షల నుండి ప్రారంభమవుతుంది. దీనికి 1.0 లీటర్ పెట్రోల్ ఇంజన్ లభిస్తుంది. ఇది 69 శక్తిని ఉత్పత్తి చేస్తుంది. దీని టాప్ వేరియంట్ ధర రూ. 6.45 లక్షల వరకు పెరుగుతుంది. మీడియా నివేదికల ప్రకారం.. రెనాల్ట్ కిగర్ పై రూ.లక్ష వరకు తగ్గింపు ఆఫర్ కూడా ఉంది. ఈ కాంపాక్ట్ %ూఖఎ% 2024 మోడల్‌లో ట్రైబర్ లాంటి ఆఫర్ ఉంది. కాగా కంపెనీ 2025 మోడల్‌పై రూ. 50,000 వరకు తగ్గింపును ఇస్తోంది. ఈ కారులో 1.0 లీటర్ పెట్రోల్ ఇంజన్ ఉంది. ఇది మాన్యువల్‌లో 72 శక్తిని, ఆటోమేటిక్‌లో 100 %ూ% శక్తిని ఉత్పత్తి చేస్తుంది. నిస్సాన్ మాగ్నైట్, హ్యుందాయ్ వెన్యూ లకు ప్రత్యర్థి అయిన ఈ కారు ధర రూ. 6.15 లక్షల నుండి ప్రారంభమై రూ. 11.23 లక్షల వరకు ఉంటుంది.

పోస్టాఫీసులో అద్భుతమైన స్కీమ్.. ఇందులో డిపాజిట్ చేస్తే రూ.2 లక్షల వడ్డీ

పోస్ట్ ఆఫీస్ టీడీ పథకంలో కస్టమర్లు హామీతో చాలా స్థిర వడ్డీ రేటును పొందుతారు. సాధారణ పౌరుడు అయినా లేదా సీనియర్ సిటిజన్ అయినా, అందరు కస్టమర్లు పోస్టాఫీసు ఖాతాపై ఒకే వడ్డీని పొందుతారు. కనీస బ్యాలెన్స్.. పోస్టాఫీసు పొదుపు పథకాలపై మంచి వడ్డీ రేటును పొందవచ్చు. బ్యాంకులతో పోలిస్తే పోస్టాఫీసు వడ్డీ రేట్లు ఇప్పుడు మరింత ఆకర్షణీయంగా మారాయి. పోస్టాఫీసు ఒక పథకం గురించి తెలుసుకుందాం. దీనిలో మీరు రూ. 5 లక్షలు డిపాజిట్ చేస్తే, మీకు నేరుగా రూ.2,24,974 స్థిర వడ్డీ లభిస్తుంది. టీడీ అకౌంట్ (టైమ్ డిపాజిట్) పోస్టాఫీసులో ఓపెన్ చేయవచ్చు. 1 సంవత్సరం, 2 సంవత్సరాలు, 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల కాలపరిమితి కలిగిన (టైమ్ డిపాజిట్) ఖాతాలు పోస్టాఫీసులో తీసుకోవచ్చు. పోస్టాఫీస్ తన కస్టమర్లకు 1 సంవత్సరం పై 6.9 శాతం, 2 సంవత్సరాల పై 7.0 శాతం, 3 సంవత్సరాల పై 7.1 శాతం, 5 సంవత్సరాల పై 7.5 శాతం వడ్డీ రేటును అందిస్తోంది. మీరు పోస్టాఫీసులో 5 సంవత్సరాల టీడీలో రూ. 5 లక్షలు డిపాజిట్ చేస్తే, మెచ్యూరిటీ సమయంలో మీకు మొత్తం రూ. 7,24,974 లభిస్తాయి. ఈ మొత్తంలో పెట్టుబడి 5,00,000 తో పాటు వడ్డీ రూ.2,24,974 కూడా ఉంటుంది. పోస్ట్ ఆఫీస్ టీడీ పథకంలో కస్టమర్లు హామీతో చాలా స్థిర వడ్డీ రేటును పొందుతారు. సాధారణ పౌరుడు అయినా లేదా సీనియర్ సిటిజన్ అయినా, అందరు కస్టమర్లు పోస్టాఫీసు ఖాతాపై ఒకే వడ్డీని పొందుతారు. కనీస బ్యాలెన్స్ రూ.1000 టైమ్ డిపాజిట్ ఖాతాలో డిపాజిట్ చేయవచ్చు. గరిష్ట డిపాజిట్‌పై పరిమితి లేదు. పోస్టాఫీసులో మీరు జమ చేసిన డబ్బు పూర్తిగా సురక్షితంగా ఉంటుందని గుర్తించుకోవాలి. పోస్టాఫీసు అనేది ఒక ప్రభుత్వ వ్యవస్థ. దీనిని కేంద్రం నిర్వహిస్తుంది. పోస్టాఫీసులో జమ చేసిన ప్రతి డబ్బుకు భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఇటీవలి కాలంలో పెట్టుబడుల పట్ల ప్రజల్లో అవగాహన కూడా పెరిగింది. ప్రజలు తమ డబ్బును పోస్టాఫీసులతో పాటు బ్యాంకులలో కూడా పెట్టుబడి పెడుతున్నారు. బ్యాంకుల మాదిరిగానే, పోస్టాఫీసులో కూడా అనేక మంచి పథకాలు అమలు అవుతున్నాయి.

రాజస్థానీ కన్నెలా జాన్వీ హొయలు

బాలీవుడ్ లో ఫ్యాషనిస్టాలు ఎందరు ఉన్నా అందరినీ డామినేట్ చేసేస్తోంది జాన్వీ కపూర్. జిమ్‌కి వెళ్లినా లేదా యోగా సెషన్స్, మార్కెట్ ప్లేస్ .. ఇంకేదైనా ఫిల్మీ ఈవెంట్ కి అటెండయినా, అక్కడ కళ్లన్నీ జాన్వీపైనే. షో స్టాపర్ గా, ఫ్యాషన్ గేమ్ ఛేంజర్ గా తనను తాను ప్రెజెంట్ చేసుకోవడంలో జాన్వీ కపూర్ ఎప్పుడూ తన ప్రత్యేకతను చాటుకుంటూనే ఉంది. ఈసారి కూడా తనదైన యూనిక్ లుక్ తో యువతరంలో హాట్ టాపిగ్గా మారింది. తాజాగా ఇన్ స్టాలో మరో క్లాసిక్ లుక్ ని షేర్ చేయగా యువతరం మతులు పోగొడుతోంది. ఇది రాజస్తానీ కళంకార్ రూపం. కాటుక కళ్లు, వాలు జడ.. తీక్షణమైన చూపులతో.. అందమైన డిజైనర్ బ్లూ లెహంగాలో జాన్వీ ముగ్ధ మనోహర రూపం అందరినీ ఆకట్టుకుంటోంది. దీనికి వెడ్డింగ్ సీజన్ అంటూ సింపుల్ క్యాప్షన్ ని ఇచ్చింది జాన్వీ. ది గర్ల్‌ఫ్రెండ్' సెన్సార్ రిపోర్ట్ రాజస్థానీ జర్దోసి, కళంకార్ ల మిశ్రమంతో రూపొందించిన ఈ ప్రత్యేకమైన డిజైనర్ డ్రెస్ యువతరాన్ని విపరీతంగా ఆకర్షిస్తోంది. ఇక ఈ భారీతనం నిండిన డిజైనర్ లెహంగాకు తగ్గట్టే మెడలో ధరించిన హారం కూడా భారీతనంతో ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తోంది. తన భుజాల మీదుగా పొడవాటి దుపట్టా మరో ప్రత్యేక ఆకర్షణ. ఈ దుపట్టాను ఎరుపు రంగు కళంకారీ డిజైన్, నీలి రంగు కళంకారీ జర్దోసి డిజైన్ తో ఎంతో లావిష్ గా తీర్చిదిద్దారు. జాన్వీ ధరించిన బ్లూ కలర్ దుపట్టాపై ఎరుపు రంగు గులాబీల ప్రింట్ కూడా మరింత అందాన్ని పెంచింది. ఓటీటీ యాడ్స్... బాబోయ్ మా వల్ల కావట్లేదు! జాన్వీని చూడగానే రాజస్థానీ కన్నె సోయగం మతులు చెడగొడుతోంది! అంటూ బోయ్స్ కామెంట్ చేస్తున్నారు. ఇది రెగ్యులర్ లుక్ కాదు.. సంథింగ్ స్పెషల్ లుక్! అంటూ చాలా మంది అభిమానులు కితాబిచ్చేస్తున్నారు. రొటీన్ కి భిన్నంగా జాన్వీ కపూర్ తనను తాను ఎలివేట్ చేసుకుంటున్న తీరుకు చాలా మంది ఫిదా అయిపోయామని ప్రకటిస్తున్నారు. మొత్తానికి జాన్వీ కొత్త లుక్ కి అద్భుత స్పందన వచ్చింది. ఫ్యాషన్ సెన్స్ పరంగా ట్రెండ్స్ ని ఫాలో చేయడంలో జాన్వీ కపూర్ ఇతర నాయికల కంటే చాలా అడ్వాన్స్ డ్ గా ఉంది. బాలీవుడ్ లో జాన్వీతో పాటు, చాలా మంది నటవారసురాళ్లు తెరంగేట్రం చేసారు. సారా అలీఖాన్, అనన్య పాండే, తారా సుతారియా లాంటి సీనియర్ భామలకు కూడా జాన్వీ ఫ్యాషన్ సెన్స్ పరంగా తీవ్రమైన పోటీని ఇస్తోంది. ఇక ఖుషి కపూర్ తన సోదరి జాన్వీని ఫాలో చేసేందుకు ప్రయత్నిస్తున్నానని చెప్పింది. మొత్తానికి ఫ్యాషనిస్టా వైబ్ గురించి ప్రస్థావించాలంటే నేటితరం భామలు జాన్వీని తలుచుకోవాల్సిందే. అక్కడ ఛాన్స్ సరే.. టార్గెట్ రీచ్ అవుతుందా లేదా..? %ూాజవతీఅంవఎవత్% కెరీర్ మ్యాటర్ కి వస్తే, జాన్వీకపూర్ తదుపరి పెద్ద చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. దేవరలో ఎన్టీఆర్ సరసన నటించిన జాన్వీ వెంటనే చరణ్ సరసన పెద్దిలో అవకాశం దక్కించుకుంది. జాన్వీకి ఇద్దరు అగ్ర హీరోల సరసన బ్యాక్ టు బ్యాక్ నటించే అవకాశం వచ్చింది. ఎన్టీఆర్- కొరటాల దేవర 2 ని ప్రకటించిన సంగతి తెలిసిందే. బాలీవుడ్‌లో ఇటీవలే సన్నీ సంస్కారీకి తులసీ కుమారి%-% చిత్రంలో నటించింది. రోమ్ కామ్ జానర్‌లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద యావరేజ్‌గా ఆడింది.

రాజస్థానీ జర్దోసి, కళంకార్ ల మిశ్రమంతో రూపొందించిన ఈ ప్రత్యేకమైన డిజైనర్ డ్రెస్ యువతరాన్ని విపరీతంగా ఆకర్షిస్తోంది.

రవితేజ.. ఇక నెక్స్ట్ ఇలా ఉండదేమో..



మాస్ మహారాజా రవితేజకు ఈ మధ్య టైమ్ అస్సలు కలిసి రావడం లేదు. ఆయన బలం, బలగం అయిన 'మాస్' జానరే ఆయనకు పెద్ద దెబ్బ కొడుతోంది. పోలీస్ క్యారెక్టర్స్ తో ఇంతకుముందు మంచి సక్సెస్ అందుకున్నారు. కానీ ఈసారి ఆ సెంటిమెంట్ కూడా వర్కౌట్ కాలేదు. రీసెంట్‌గా రిలీజైన 'మాస్ జాతర' సినిమాకు వచ్చిన రెస్పాన్స్ చూసి ఇండస్ట్రీ మొత్తం షాక్ అయింది. రొటీన్, అవుట్‌డేటెడ్ కంటెంట్‌తో వస్తున్నారనే విమర్శలు గట్టిగా వినిపించాయి. వరుస ఫ్లాపులతో ఆయన మార్కెట్ పూర్తిగా డల్ అయిపోయిందని, ఇక రవితేజ స్పీడుకు బ్రేకులు పడ్డాయనే కామెంట్స్ కూడా వచ్చాయి. కానీ, రవితేజ మాత్రం తన స్పీడ్ ఎక్కడా తగ్గించడం లేదు. ఫ్లాపులతో సంబంధం లేకుండా, ఆయన వరుసగా సినిమాలు సైన్ చేసుకుంటూ వెళ్తున్నట్లు కనిపిస్తోంది. 'ది గర్ల్‌ఫ్రెండ్' సెన్సార్ రిపోర్ట్ ఇప్పటికే ఆయన చేతిలో నాలుగు ప్రాజెక్టులు ఉన్నాయి. లైనప్‌ను లోతుగా చూస్తే, అసలు స్ట్రాటజీ ఇప్పుడు అర్థమవుతోంది. ఇలాంటి రొటీన్ సినిమాలు ఇంక ఉండవేమో అన్నట్లుగా తన రూట్ మార్చేశారు. ఆయన సైన్ చేస్తున్నవి రొటీన్ సినిమాలు కావు, అన్నీ జానర్లను మార్చి కొడుతున్నవే. ఇది సినిమా సినిమాకూ గ్యాప్ ఇవ్వడం కాదు, జానర్ జానర్‌కూ గ్యాప్ ఇచ్చే కొత్త ప్లాన్. ప్రస్తుతం మాస్ రాజా చేతిలో ఉన్న '76' సినిమాను కిషోర్ తిరుమల డైరెక్ట్ చేస్తున్నాడు. ఇది పక్కా 'ఫ్యామిలీ కామెడీ డ్రామా'. 'భర్తమహాశయులకు విజ్ఞప్తి' అనే టైటిల్‌తో, 2026 సంక్రాంతికి ఫ్యామిలీ ఆడియెన్స్‌ను టార్గెట్ చేస్తున్నారు. ఇది రెగ్యులర్ యాక్షన్ సినిమా కాదు. ఆ తర్వాత లైనప్ ఇంకా ఆసక్తికరంగా ఉంది. 'నిన్ను కోరి', 'మజిలీ' లాంటి క్లాస్ లవ్ స్టోరీలు తీసిన శివ నిర్వాణతో '77' చేస్తున్నాడు. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే, శివ నిర్వాణ కూడా తన జానర్ మార్చి, రవితేజతో ఒక 'థ్రిల్లర్' చేస్తున్నాడట. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్, రవితేజను కొత్త కోణంలో చూపించడం ఖాయం. %ూాశ్రీంశీ =ఝుఽ% - ఓటీటీ యాడ్స్... బాబోయ్ మా వల్ల కావట్లేదు! ఈ రెండు మాత్రమే కాదు, '78' ఏకంగా ఒక 'సూపర్ హీరో డ్రామా'. '%పీూాణ%' ఫేమ్ కళ్యాణ్ శంకర్ ఈ సినిమాకు డైరెక్టర్. ఇక ఫైనల్‌గా, 'బింబిసార' లాంటి విజువల్ వండర్ ఇచ్చిన వశిష్టతో ఒక 'సైన్స్.ఫిక్షన్' డ్రామా కోసం చర్చలు జరుగుతున్నాయి. ఈ కథ మొదట రామ్ చరణ్ కోసం రాసుకున్నారట. అంటే, ఫ్యామిలీ, థ్రిల్లర్, సూపర్ హీరో, సైన్స్ ఫిక్షన్.. ఇలా రవితేజ లైనప్ మొత్తం కొత్త జానర్లతో నిండిపోయింది. ఫ్లాపులు వస్తున్నా, ఆయన ఖాళీగా కూర్చోలేదు, తనను తాను పూర్తిగా రీ ఇన్వెంట్ చేసుకునే పనిలో పడ్డాడని అర్థమవుతుంది.

తెలుగులో రిజల్ట్ తో సంబంధం లేకుండా అవకాశాలు అందుకుంది శ్రీ లీల. ధమాకా హిట్ తర్వాత వరుస సినిమాలు చేసిన అమ్మడు సరైన ఫలితాలు రాబట్టుకోలేదు. ఐతే అమ్మడు మాత్రం ఇప్పటికీ తన ప్రయత్నాలు కొనసాగిస్తుంది. రీసెంట్ గా వచ్చిన మాస్ జాతరతో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కాలని చూసినా కూడా అది జరగలేదు. ఐతే శ్రీలీల తెలుగుతో పాటు హిందీలో సినిమాలు చేస్తుంది. తమిళ్ లో తొలి సినిమా పరాశక్తితో వస్తుంది. శివ కార్తికేయన్ స్టూడెంట్ లీడర్ గా.. %ూాశ్రీంశీ =ఝుఽ% - 'ది గర్ల్‌ఫ్రెండ్' సెన్సార్ రిపోర్ట్ శివ కార్తికేయన్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాను సుధ కొంగర డైరెక్ట్ చేస్తున్నారు. సినిమాలో శివ కార్తికేయన్ స్టూడెంట్ లీడర్ గా కనిపించనున్నారు. తమిళ్ లో శ్రీలీలకు తొలి అవకాశం గా పరాశక్తి వచ్చింది. ఈ సినిమాతో ఎలాగైనా కోలీవుడ్ లో తన టాలెంట్ ప్రూవ్ చేయాలని చూస్తుంది. తెలుగు సినిమాల్లో శ్రీలీల డ్యాన్స్ లకు ఆడియన్స్ ఫిదా అవుతున్నారు. కానీ యాక్టింగ్ పరంగా ఆమెకు సరైన గుర్తింపు రావట్లేదు. అందుకే కోలీవుడ్ లో కొత్తగా కెరీర్ స్టార్ట్ చేసిన శ్రీ లీల బలమైన పాత్రలు, యాక్టింగ్ కి స్కోప్ ఉన్న రోల్స్ తో మెప్పించాలని చూస్తుంది. పరాశక్తి సినిమాతో శ్రీ లీల తమిళ్ లో తన సత్తా చాటాలని చూస్తుంది. సినిమా నుంచి వచ్చిన టీజర్ ఇంట్రెస్టింగ్ గా అనిపించగా రీసెంట్ గా పరాశక్తి నుంచి ఒక సాంగ్ కూడా రిలీజైంది. ఓటీటీ యాడ్స్... బాబోయ్ మా వల్ల కావట్లేదు! శ్రీ లీల హిందీలో కార్తీక్ ఆర్యన్ తో.. పరాశక్తి సినిమా 2026 సంక్రాంతి రేసులో రిలీజ్ లాక్ చేశారు. ఈ సినిమాతో శివ కార్తికేయన్ భారీ టార్గెట్ పెట్టుకున్నట్టు తెలుస్తుంది. శ్రీ లీల కూడా ఈ సినిమాతో హిట్ టార్గెట్ పెట్టుకుంది. శ్రీ లీల హిందీలో కార్తీక్ ఆర్యన్ తో సినిమా చేస్తుంది. అక్కడ కూడా అమ్మడు తన డ్యాన్స్ అండ్ యాక్టింగ్ తో బీ టౌన్ ఆడియన్స్ ని మెప్పించాలని చూస్తుంది. శ్రీ లీల టాలెంట్ ని పర్ఫెక్ట్ గా వాడుకునే ఛాన్స్ కోసం ఎదురుచూస్తుంది అమ్మడు. తమిళ్ లో పరాశక్తితో అమ్మడికి మంచి క్రేజ్ వచ్చేలా ఉంది. రవితేజ.. ఇక నెక్స్ట్ ఇలా ఉండదేమో. కెరీర్ కాస్త అటు ఇటుగా ఉన్న టైం లోనే కాస్త ఎక్కువ జాగ్రత్త పడాల్సి ఉంటుంది. పరాశక్తి విషయంలో శ్రీలీల మాత్రం చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నట్టు అర్థమవుతుంది. ఈ సినిమా రిలీజ్ తర్వాత శ్రీలీలకు కచ్చితంగా తమిళ్ లో వరుస ఛాన్స్ లు వచ్చి తీరేలా ఉన్నాయి. శివ కార్తికేయన్ మదరాసి మిస్ ఫైర్ అయ్యింది కాబట్టి పరాశక్తితో సర్ ప్రైజ్ చేయాలని చూస్తున్నాడు. ఆకాశమే హద్దు సినిమాతో మెప్పించిన డైరెక్టర్ సుధా ఈ సినిమాతో ప్రేక్షకులను మెప్పిస్తుందో చూడాలి.

బీచ్‌లో రకుల్ ప్రీత్ స్టన్నింగ్ ఫోజ్

తనదైన అందం, అద్భుత రూపలావణ్యంతోను రకుల్ ప్రీత్ మనసులను గెలుచుకుంటోంది.

రకుల్ ప్రీత్ సింగ్ పరిచయం అవసరం లేదు. దక్షిణాదిన అగ్ర కథానాయికగా ఓ వెలుగు వెలిగిన రకుల్ ఫిట్నెస్ ఫ్రీక్ గాను ప్రజల మనసులపై చెరగని ముద్ర వేసింది. నిర్మాత జాకీ భగ్నానీని పెళ్లాడిన తర్వాత రకుల్ లైఫ్ స్టైల్ పూర్తిగా మారిపోయిన సంగతి తెలిసిందే. జాకీ భగ్నానీ కూడా రకుల్ మాదిరిగానే ఫిట్నెస్ ఫ్రీక్ కావడంతో, ఈ జంట భారతదేశంలో అత్యంత ఫిట్టెస్ట్ కపుల్ గా పురస్కారాలను కూడా గెలుచుకున్నారు. హెల్దీ ఇండియా ప్రచారంలో ప్రధాని మోదీ ప్రశంసలను ఈ జంట అందుకున్నారు. ముఖ్యంగా రకుల్ అద్భుతమైన సమయపాలన, క్రమశిక్షణతో ఎల్లపుడూ తన అభిమానులకు ఫిట్నెస్ గోల్స్ ని సెట్ చేస్తూనే ఉంది. 'ది గర్ల్‌ఫ్రెండ్' సెన్సార్ రిపోర్ట్ తనదైన అందం, అద్భుత రూపలావణ్యంతోను రకుల్ ప్రీత్ మనసులను గెలుచుకుంటోంది. ఇటీవల ఈ పంజాబీ బ్యూటీ ప్యూర్ ప్రెజెన్స్ అవార్డును గెలుచుకుంది. ఈ పురస్కారం కోసం పలువురు భామలు పోటీపడగా, చివరికి అవార్డ్ రకుల్ నే వరించింది. బాలీవుడ్ లో నిజమైన అందగత్తె ఎవరు? అనే చర్చకు ఇది దారితీసింది. దీపికా పదుకొనే, కృతి సనన్, అలియా భట్, రకుల్ ప్రీత్ సింగ్‌లను పరిశ్రమ స్వచ్ఛమైన అందగత్తె లుగా భావిస్తున్నట్టు మెజారిటీ అభిమానులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ భామలు సహజ సౌందర్యానికి ప్రతీకలు అంటూ కితాబిచ్చేస్తున్నారు. ఓటీటీ యాడ్స్... బాబోయ్ మా వల్ల కావట్లేదు! తాజాగా రకుల్ ప్రీత్ తన అభిమానుల కోసం సోషల్ మీడియాల్లో ఓ స్పెషల్ ఫోటోషూట్ ని షేర్ చేసింది. ఈ ఫోటోషూట్ కోసం ప్రత్యేకించి బీచ్ ఇసుకలో ఒక సెట్ ని కూడా డిజైన్ చేయడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. రకుల్ అందమైన చారల చొక్కా, దానికి కాంబినేషన్ గా థై స్లిట్ డెనిమ్స్ ఫ్రాక్‌ని ధరించి సంథింగ్ స్పెషల్ గా కనిపిస్తోంది. రకుల్ తన మెడలో ధరించిన ప్రత్యేకమైన డిజైనర్ ఆభరణాన్ని హైలైట్ చేసిన తీరు అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రస్తుతం ఈ స్పెషల్ లుక్ ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారుతోంది. అక్కడ ఛాన్స్ సరే.. టార్గెట్ రీచ్ అవుతుందా లేదా..? నేటి ప్రజలు పరిపూర్ణత కంటే వాస్తవికత వైపు ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. రకుల్ సహజ సౌందర్యం, ప్రత్యేక లక్షణాలు, అద్భుతమైన ఎక్స్ ప్రెషన్స్ కి ఫిదా అయిపోయామని ప్రశంసలు కురిపిస్తున్నారు. ఒరిజినల్ ఎక్స్ ప్రెషన్స్ తో ఆకట్టుకునే రకుల్ ను ఆరాధిస్తున్నారని చాలా మంది నెటిజనులు తాజా పోస్ట్ పై వ్యాఖ్యానిస్తున్నారు. రకుల్ ఫిల్టర్ లెస్ సౌందర్యానికి ఫిదా అయిపోయామని కొందరు ఫ్యాన్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు. రవితేజ.. ఇక నెక్స్ట్ ఇలా ఉండదేమో.. కెరీర్ మ్యాటర్‌కి వస్తే.. 2009లో గిల్లీ అనే చిత్రంతో కథానాయికగా కెరీర్ ప్రారంభించిన రకుల్ ప్రీత్, 16ఏళ్ల కెరీర్ లో ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించింది. గత ఏడాది ఆయలాన్, ఇండియన్ 2 లాంటి భారీ చిత్రాల్లో నటించింది. 2025లో మేరే హజ్బెండ్ కి బీవి లో అంతర ఖన్నా అనే పాత్రలో అద్భుతంగా నటించింది. ప్రస్తుతం అజయ్ దేవగన్ సరసన దేదే ప్యార్ దే సీక్వెల్‌లో నటిస్తోంది. పతి పత్ని ఔర్ వో దో ఇండియన్ 3 లాంటి భారీ చిత్రాల్లోను రకుల్ నటించాల్సి ఉంది. తదుపరి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

ది గర్ల్‌ఫ్రెండ్' సెన్సార్ రిపోర్ట్

రష్మిక నుంచి ఈ ఏడాది చివర్లో రాబోతున్న మరో సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్'. ఈ సినిమా పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ ఏడాది నేషనల్ క్రష్ రష్మిక మందన్నకి అంతా బాగా జరుగుతోంది. బాలీవుడ్ మూవీ ఛావాతో ఈ ఏడాదిని ఆరంభించి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. రష్మిక మందన్న ఈ ఏడాదిలో చేసిన అన్ని సినిమాలు కమర్షియల్‌గా మినిమం గ్యారెంటీ అన్నట్లుగా వసూళ్లు సాధించాయి. సల్మాన్ ఖాన్‌తో నటించిన సికిందర్ సినిమా డిజాస్టర్ టాక్ దక్కించుకున్నప్పటికీ వంద కోట్లకు పైగా వసూళ్లు సాధించడం ద్వారా కమర్షియల్‌గా పర్వాలేదు అనిపించుకుంది. కుబేరా సినిమాతోనూ వంద కోట్లు, అంతకు మించి వసూళ్లు సాధించిన రష్మిక మందన్న ఇటీవల బాలీవుడ్ మూవీ థామాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హిందీ ప్రేక్షకులను థామా సినిమా ఆకట్టుకోవడంలో విఫలం అయ్యింది అంటూ విమర్శలు వచ్చాయి. కానీ సినిమా వసూళ్ల పరంగా మాత్రం డీసెంట్‌గానే నిలిచింది. థామా సినిమా బాక్సాఫీస్ వద్ద డీసెంట్ ఓపెనింగ్స్ రాబట్టడంలో రష్మిక కీలక పాత్ర పోషించింది. ఓటీటీ యాడ్స్... బాబోయ్ మా వల్ల కావట్లేదు! ది గర్ల్ ఫ్రెండ్ సినిమా సెన్సార్ కంప్లీట్ రష్మిక నుంచి ఈ ఏడాది చివర్లో రాబోతున్న మరో సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్'. ఈ సినిమా పై అంచనాలు భారీగా ఉన్నాయి. అల్లు అరవింద్ సమర్పిస్తున్న ఈ సినిమాపై అంచనాలు పెంచే విధంగా ట్రైలర్ ఆకట్టుకుంది. సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో రష్మిక సందడి చేసింది. పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కాబోతున్న ది గర్ల్‌ఫ్రెండ్ సినిమా ఒక మంచి ఫీల్ గుడ్ మూవీ అని, ప్రతి ఒక్కరూ చూడాల్సిన సినిమా అంటూ అల్లు అరవింద్ ఇటీవల ఒక మీడియా సమావేశంలో పాల్గొన్న సమయంలో చెప్పిన విషయం తెల్సిందే. దాంతో ఈ సినిమాపై ఆసక్తి నెలకొంది. రేపు విడుదల కాబోతున్న ఈ సినిమాకు సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలు తాజాగా పూర్తి అయ్యాయి. చిత్ర యూనిట్ సభ్యులు తాజాగా సినిమా సెన్సార్ కంప్లీట్ పోస్టర్ ను షేర్ చేయడం ద్వారా మరోసారి అందరి దృష్టిని ఆకర్షించడం జరిగింది. %ూాశ్రీంశీ =ఝుఽ% - అక్కడ ఛాన్స్ సరే.. టార్గెట్ రీచ్ అవుతుందా లేదా..? రష్మిక మందన్న హీరోయిన్‌గా... లేడీ ఓరియంటెడ్ మూవీ అంటూనే ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ నుంచి యూ/ఎ సర్టిఫికెట్‌ను తీసుకోవడంతో ఇందులో ఉన్న ఆ ఎ కంటెంట్ ఏమై ఉంటుందా అనే చర్చ జరుగుతోంది. సెన్సార్ బోర్డ్ సభ్యులు ఈ సినిమాకి చిన్న చిన్న కట్స్ చెప్పి, కొన్ని డైలాగ్స్‌ను మ్యూట్ చేసి యూ/ఎ సర్టిఫికెట్ జారీ చేయడం జరిగిందని చిత్ర యూనిట్ సభ్యుల ద్వారా తెలుస్తోంది. సినిమా విషయంలో సెన్సార్ బోర్డ్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చిందని తెలుస్తోంది. సెన్సార్ కాపీ చూసిన సెన్సార్ బోర్డ్ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేసినట్లుగా చిత్ర యూనిట్ సభ్యులు, ముఖ్యంగా ప్రొడక్షన్ టీం వారు ఆఫ్ ది రికార్డ్ చెబుతున్నారు. సెన్సార్ బోర్డ్ సభ్యులు సైతం భావోద్వేగానికి గురి అయ్యే విధంగా ఈ సినిమాలోని కొన్ని సీన్స్ ఉన్నాయని, దాంతో సినిమా తప్పకుండా ప్రేక్షకులను మెప్పిస్తుందనే విశ్వాసం యూనిట్ సభ్యుల్లో మరింతగా పెరిగింది. రవితేజ.. ఇక నెక్స్ట్ ఇలా ఉండదేమో.. %ూాజవతీఅంవఎవత్% అల్లు అరవింద్ సమర్పణలో... నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఈ సినిమాలో నట విశ్వరూపం చూపించినట్లుగా అనిపిస్తోంది. ఒక సింపుల్ గర్ల్ గా రష్మిక కనిపించింది, ఆ తర్వాత పరిణామాల కారణంగా ఆ సింపుల్ గర్ల్ పూర్తిగా మారుతుంది. ఆ క్రమంలో చాలా భావోద్వేగాలు ఉంటాయట. వాటన్నింటిని రష్మిక చక్కగా ప్రదర్శించింది అంటూ వార్తలు వస్తున్నాయి. ఈ మధ్య కాలంలో ఏ లేడీ ఓరియంటెడ్ సినిమాలకు దక్కని ఆధరణ కచ్చితంగా ఈ సినిమాకు దక్కుతుంది అనే విశ్వాసంను అంతా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన చివరి దశ ప్రమోషన్ జరుగుతోంది. మరికొన్ని గంటల్లో రాబోతున్న ఈ ది గర్ల్ ఫ్రెండ్ సినిమా ఎలా రష్మిక మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంటుందా లేదా అనేది తెలియాలంటే ఈ కొన్ని గంటలు వెయిట్ చేయాల్సిందే. ప్రమోషన్ సమయంలో అల్లు అరవింద్ చేసిన కామెంట్స్ ఎంత వరకు నిజం అనేది కూడా మరికొన్ని గంటల్లో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

15 ఏళ్ళైనా పోరాడుతా..

ముఖ్యంగా ఆడవాళ్లకు, చిన్న పిల్లలకు ఏదైనా ఇబ్బందులు తలెత్తినట్లు తన దృష్టికి వస్తే మాత్రం సోషల్ మీడియాలో లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చేస్తుందనటంలో సందేహం లేదు.

సోషల్ మీడియా వాడకం పెరిగిపోయిన తర్వాత ఎక్కువగా సెలబ్రిటీలను టార్గెట్ గా చేస్తూ వారి వ్యక్తిగత విషయాలను బయటకు తీస్తూ.. కొంతమంది నెటిజన్స్ ట్రోల్స్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ట్రోల్స్ ని కొంతమంది పట్టించుకుంటే.. మరి కొంత మంది చూసి చూడనట్టు వదిలేస్తారు.. ఇంకొంతమంది గట్టిగా కౌంటర్ ఇస్తూ వార్తల్లో నిలుస్తూ ఉంటారు. అలాంటి వారిలో ప్రముఖ సింగర్ చిన్మయి కూడా ఒకరు. సింగర్ గా, డబ్బింగ్ ఆర్టిస్ట్ గా ఎంతో మంది హీరోయిన్లకు గాత్రదానం చేసిన ఈమె సమాజంలో ఆడవాళ్లకు ఏదైనా సమస్య ఏర్పడితే తన గళం విప్పుతుంది. %ూాశ్రీంశీ =ఝుఽ% - 'ది గర్ల్‌ఫ్రెండ్' సెన్సార్ రిపోర్ట్ ముఖ్యంగా ఆడవాళ్లకు, చిన్న పిల్లలకు ఏదైనా ఇబ్బందులు తలెత్తినట్లు తన దృష్టికి వస్తే మాత్రం సోషల్ మీడియాలో లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చేస్తుందనటంలో సందేహం లేదు. అందుకే చాలాసార్లు ఆమె ట్రోలింగ్ ఎదుర్కొంటూ ఉంటుంది. అలా ట్రోలింగ్ వచ్చిన ప్రతిసారి కూడా వాటిని తిప్పికొట్టే ప్రయత్నం కూడా చేస్తున్న విషయం తెలిసిందే. ఇకపోతే అలాంటి చిన్మయి తాజాగా తన పిల్లల్ని ఇందులోకి లాగుతూ ట్రోలింగ్ చేయడంపై ఆమె తట్టుకోలేకపోయింది. దీంతో వీసీ సజ్జనార్ ను ఆశ్రయించింది. నిందితుడి పై కఠిన చర్యలు తీసుకోవాలని.. కేసు 15 సంవత్సరాలు నడిచినా తాను ధైర్యంగా ఎదుర్కొంటాను అంటూ చెప్పుకొచ్చింది. మరి అసలు విషయం ఏంటో ఇప్పుడు చూద్దాం. ఓటీటీ యాడ్స్... బాబోయ్ మా వల్ల కావట్లేదు! ఒకవైపు ఈమె భర్త రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ది గర్ల్ ఫ్రెండ్ సినిమా ప్రమోషన్స్ లో బిజీగా ఉండగా.. మరొకవైపు కొంతమంది వ్యక్తులు ఆన్లైన్లో చాటింగ్ చేస్తూ చిన్మయిపై విరుచుకు పడడంతో ఆమె ట్రోలింగ్ ఎదుర్కొంటుంది. చిన్మయి మాట్లాడుతూ.." ఒకప్పుడు నిజం మాట్లాడినందుకు తమిళనాడు ఇండస్ట్రీ నన్ను ఏడు సంవత్సరాలు బ్యాన్ చేసింది. అయితే అప్పుడు అందరూ నన్ను దూషించారే కానీ నా కడుపున పుట్టిన పిల్లలను ఏమాత్రం దూషించలేదు. కానీ తెలంగాణలో మాత్రం ఇలాంటి ఆడదానికి పిల్లలు పుడితే ఆ పిల్లలు చచ్చిపోవాలని ఒక వ్యక్తి కామెంట్ చేశాడు. దీనిని నేను ఎప్పటికీ మర్చిపోను. నా జీవితంలో అతడిని క్షమించను. ఇక్కడితో ఈ విషయాన్ని విడిచిపెట్టను" అంటూ సదరు వీడియోలను, కాంటాక్లను హైదరాబాద్ వీసీ సజ్జనార్ కు ట్యాగ్ చేసింది. తాను చట్టబద్ధంగా పోరాడడానికి సిద్ధమని.. ఈ కేసు ఒక 15 సంవత్సరాలు నడిచినా తాను వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతేకాదు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ సంబంధిత నిందితుడిని పట్టుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ఈ విషయాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.

Printed and Published and Owned by Dr. K. HARINATHAREDDY on behalf of Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMAArcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMAArcade, Raj Theater Road, Kurnool 518004, Kurnool Dist., Andhra Pradesh, Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940, e-mail: sreechakratelugu@gmail.co